ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone: 1343

చందారేట్లు

	ఏజంటు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ -
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

File Copy
Dept. of Information & Public Relation, Hyd.
120186

ప్రొసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
మేనేజరు, ప్రింటింగ్ డిపార్టుమెంటు, ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంవుటి 3 :: సంచిక 99 | విజయవాడ, అక్టోబర్ 10, 1962 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

భూమిశిస్తు హెచ్చింపుచట్టంలో మార్పులకు మంత్రి హామీ

అవసరమైనచోట్ల మినహాయింపుల విషయమై పరిశీలిస్తామని శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

ఈనాము రైతుల చిక్కులు తొలగింపుకు శాసనాన్ని సవరించనున్నట్టుకూడా వెల్లడి

నెల్లూరుజిల్లాలో క్షామ నివారణకు శాశ్వత చర్యగా సోమశిల ప్రాజెక్టు నిర్మాణం అవసరమని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, అక్టోబర్ 9—

రైతులకు మోయలేని భారంగా వుండే ప్రాంతాలలో భూమిశిస్తు హెచ్చింపు చట్టాన్ని మినహాయించే విషయాన్ని గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

నెల్లూరు జిల్లాలోని క్షామ ప్రాంతాలలో అవసరమైన సహాయ కార్యక్రమాలను నిర్వహించే విషయమై కూడా పరిశీలన జరపగలమని ఆయన హామీ ఇచ్చారు.

నెల్లూరు జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో క్షామ పరిస్థితి చాలా దుర్భరంగా వుందని, రెవిన్యూ బోర్డులోను, ఆర్థిక శాఖతోను సంప్రదింపులు జరిపి అవసరమైన సహాయ కార్యక్రమాలను నిర్వహించే విషయాన్ని పరిశీలించ గలమని హామీ యిచ్చారు.

ఈ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి అధ్యక్షత వహించారు.

రామచంద్రారెడ్డి గతఆది, సోమవారాలు జిల్లాలోని ఎగువ తాలూకాలలో పర్యటించి అక్కడి స్థితిగతులను స్వయంగా తెలుసుకొన్నారు.

తాను పర్యటించిన ఏడు తాలూకాలు క్షామానికి బాగా గురి అయినవని కావలి పట్టణంలో మంచినీటికోసం బారులుతీరి ప్రజలు నిలబడివుండడం తాను గమనించానని ఆయన అన్నారు.

అయితే కావలి మంచినీటిపథకానికి పూర్తి సబ్సిడీయిచ్చే విషయంలో తానేమి హామీ యివ్వనప్పటికి, ప్రభుత్వం నుంచి ఋణాన్ని పొంది ఈ స్కీమును అమలు జరుపవలసిందిగా తాను సూచించానని ఆయన తెలియజేశారు.

సోమశిల ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ, నెల్లూరు జిల్లాలో క్షామ నివారణకు అది అత్యవసరమన్న విషయాన్ని తాను గుర్తించానని, దీనికి సంబంధించిన పథకం అమలులో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి తాను అండగా నిలువ గలనని ఆయన అన్నారు.

కావలి కాలువ పథకం పైపోదర్యాప్తు పూర్తి అయిందని, దానిని త్వరితపేట అమలు జరపాలని ప్రభుత్వం ఆతృత చెందుతున్నదని ఆయన చెప్పారు.

నెల్లూరు విషయంలో ప్రభుత్వం వివక్షత చూపబోదని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తాము శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

పంచాయతీ సమితుల అధ్యక్షుల విజ్ఞాపన

కావలి, చిన కాక, ఉదయగిరి, ఆత్మకూరు పంచాయతీ సమితుల అధ్యక్షులు మంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ బ్లాకు ప్రాంతాలను ఋణప్రాంతాలుగా ప్రకటించి తగు సహాయాన్ని చేయాలని కోరారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని క్షామాన్ని పూర్తిగా నివారించడానికి సోమశిల ప్రాజెక్టు అవసరమని అన్నారు

ఆత్మకూరు చెరువు క్రిందవున్న భూములను బేరాపేరు కాలవల క్రిందవున్న భూములను మొదటి తరగతి భూముల జాబితానుంచి మినహాయించాలని ఆయన కోరారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి జిల్లాలోని క్షామ పరిస్థితులను గురించి వివరిస్తూ, క్షామానికి బాగా గురియైన ఏడు తాలూకాలను క్షామ ప్రాంతంగా ప్రకటించి గ్రాంటులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు, నెల్లూరుజిల్లాలలో చిన్నతరగతి నీటిపారుదల పథకాల అమలుకు 14 లక్షల రూపాయలను మాత్రమే కేటాయించి అభివృద్ధి చెందిన గుంటూరు, కృష్ణా జిల్లాలకు ఒక్కొక్కదానికి 30 లక్షల రూపాయలను మంజూరు చేసి ప్రభుత్వం వివక్షతను ప్రదర్శించినదనిఆయన విమర్శించారు.

సోమశిల ప్రాజెక్టు అమలుజరగడానికి మంత్రి యత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, శ్రీకాకుళం, విశాఖపట్నం చిత్తూరు జిల్లాలలోని మాజీ జమీందారుల భూముల సర్వే సెటిల్మెంట్ విషయంలో అవక తవకలను తొలగించడానికి తగు చర్యను తీసుకొనగలమని చెప్పారు. ఆ జిల్లాలకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం కూడా జరిగినదని ఆయన అన్నారు.

రైతులకు సత్వంవాటిల్లే ప్రాంతాలలో భూమిశిస్తు హెచ్చింపు చట్టాన్ని మినహాయింపు విషయమై ప్రభుత్వం పరిశీలించ గలదని ఆయన చెప్పారు.

భూమిశిస్తు చట్టంలో మొదటి తరగతిగా నిర్ణయించబడిన 79 పెద్ద నీటి వనరులలో 11 నెల్లూరు జిల్లాలలోనే వున్నవని ఆయన అన్నారు.

గ్రామాధికారుల విషయంలో ఉన్నితన్ కమిటి సమర్పించిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఈనాము రైతుల ఇక్కట్లు తొలగింపుకోసం ఎస్టేట్ల రద్దు చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం సంకల్పించినదని ఆయన తెలియజేశారు.

తాజావార్త

హుబ్లీ, అక్టోబర్ 9—కరంబోల్ రూడ్ సాగర్ స్టేషన్‌ల మధ్య నేటి ఉదయం రెండు ఇంజన్ల గూడ్సు రైలుకు ప్రమాదం సంభవించగా ఒక వ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు. మరి యిద్దరికి తీవ్రంగా గాయాలు తగిలినవి.



అక్టోబర్ 4 వ తేదీన హైదరాబాద్‌లోని జూబిలీ హాలులో జిల్లా కలెక్టర్ల సభకు గవర్నర్ శ్రీనగేష్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ఎమెన్‌లో తీవ్ర సంక్షోభం

సరిహద్దులలో జోర్డాన్, సౌదీ అరేబియన్ సేనలను పెద్దఎత్తున సమీకరిస్తున్నట్టు కయిరో పత్రిక వెల్లడి

ఉత్తర దిశనుంచి ప్రిన్స్ హసన్ సేనలు పురోగమిస్తున్నట్టు వాషింగ్టన్‌లో రాజరిక ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కయిరో, అక్టోబర్ 9—

ఎమెన్ రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే నిమిత్తం సౌది-ఎమెన్ సరిహద్దులలో జోర్డాన్ రాజు, సౌదీ అరేబియాకు విశ్వాసపాత్రులైన బెడోయిన్ సేనలను సమీకరిస్తున్నారని "అల్ అహ్రాం" పత్రిక నిన్న వెల్లడించింది.

జోర్డాన్ నాన్ - కమిషన్డ్ ఉద్యోగుల పర్యవేక్షణ క్రింద సరిహద్దులలో శిక్షణ కేంద్రాలను నెలకొల్పారని కూడా ఆ పత్రిక వివరించింది. ఈ కేంద్రాలలో మరి తుపాకులను వినియోగించడంలో బెడోయిన్ సేనలకు శిక్షణ గరుపుతున్నారని కూడా ఆ పత్రిక తెలియజేసింది.

ఎమెన్ సింహాసనానికి వారసుడైన ప్రిన్స్‌ఎమిర్ అల్‌హసన్ అనుయాయులకు జోర్డాన్ వైమానిక దళానికి చెందిన విమానాలు ఆయుధాలు చేరవేస్తున్నవని కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

ఎమిర్ అల్‌హసన్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో వున్నారు. ఎమెన్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఆయన సౌదీ అరేబియా సాయం కోరుతున్నారు.

ఎమెన్‌లో రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకాభిప్రాయం కలిగి జేయడానికి సవుద్ రాజు విదేశాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని కూడా అల్ అహ్రాం పత్రిక పేర్కొన్నది.

ఎమెన్ రిపబ్లిక్ ప్రభుత్వ వ్యతిరేకులకు తోడ్పడడానికి సౌదీ అరేబియా, జోర్డాన్ అభివృద్ధి నిరోధకులు పెద్దఎత్తున సైనికులను పంపిస్తున్నట్టు వస్తున్న వార్తలను ఇక్కడ వార్తాప్రతినిధులు నిషేధించినవి.

ఎమెన్ విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించడంలో అమెరికా ఆలస్యం చేస్తున్నందువల్ల అమెరికన్ కంపెనీలతో ఎమెన్ కుదుర్చుకొన్న ఒడంబడికలను గురించి తాము పునఃపరిశీలించవలసి వుంటుందని సలాల్ చెప్పినట్టు అల్ అహ్రాం పత్రిక తెలియజేసింది.

ఎమెన్ ఉత్తర సరిహద్దులో భీషణ పోరాటం

ఎమెన్ ఉత్తర సరిహద్దులో రాజరికం సేనలకు రిపబ్లికన్ సేనలకు మధ్య పోరాటం కొనసాగుతున్నదని, ఎమెన్ రాజధానికి ఈజిప్టు నుంచి మూడు వేల గాలి గుమ్మటం దళాలు వచ్చినవని ఏడెన్‌లో తెలియవచ్చినది.

విప్లవ ప్రభుత్వం సేనల ఆధీనంలో వున్న మారిబ్ కోటను ఎమెన్ కొత్తరాజు నని చెప్పకొంటున్న ప్రిన్స్ హసన్ అనుయాయులు స్వాధీనం చేసుకొన్నట్టు వార్తలు చేరాయి.

గాలి గుమ్మటం దళాలు సానా వచ్చినవని తనకు విదేశాంగ శాఖోద్యోగులు చెప్పారని తాయబ్ నుంచి ఇక్కడకు వచ్చిన అమెరికన్ ఇంజినీరు ఒకరు వెల్లడించారు

హోడీదా నౌకాశ్రయానికి ఒక ఆరబ్ రిపబ్లిక్ నౌకలో రష్యన్ ఇల్యూషిన్ జెట్ విమానం, సాయుధ శకటాలు వచ్చినవని ఆయన అన్నారు.

తమ ప్రభుత్వకార్యాలయాలను నిర్వహించడానికి 52 మంది నిపుణులను, ఆరుగురు విద్యావేత్తలను, 52 మంది ఉపాధ్యాయులను పంపవలసిందిగా ఎమెన్ రిపబ్లిక్ ప్రభుత్వం కయిరోను కోరినట్టు సానా రేడియో పేర్కొన్నది.

అక్టోబర్ 14 వ తేదీన విప్లవ సమితి సమావేశం

ఈ నెల 14 వ తేదీన ఇక్కడ జరుగనున్న విప్లవ సమితి ప్రథమ సమావేశానికి హాజరు కావలసిందిగా అన్నిరాష్ట్రాల రక్షణ శాఖోద్యోగులను ఉత్తర్వులు చేసినట్టు సానా రేడియో తెలియజేసింది.

ఐక్యరాజ్య సమితికి ప్రిన్స్‌హసన్ విజ్ఞాపన

ఎమెన్ నగరాలలో శాంతి భద్రతలను కాపాడడానికి విప్లవకారులు ట్యాంకులను, బాంబులను వినియోగిస్తున్నారని సమితికి తెలియజేస్తూ అమ్మాన్‌లోని ఎమెన్ దౌత్య కార్యాలయం ద్వారా ప్రిన్స్‌హసన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

సమితిలో ఎమెన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించడానికి ప్రస్తుతం ప్రవాసంలో వున్న తన ప్రభుత్వం విదేశాంగమంత్రి అహమ్మద్‌షామి త్వరలో న్యూయార్క్‌కు రాగలరని కూడా ఆయన తెలియజేశారు.

జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి విప్లవ ప్రభుత్వం విదేశాంగమంత్రి మొహిసిన్ అలాయిసీ ప్రస్తుతం న్యూయార్క్‌లోనే వున్నారు.

ఎమెన్‌లో అరబ్ రిపబ్లిక్ నిపుణులు వున్నారని సలాల్ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారని, అల్ అహ్రాం ప్రకటించింది. అయితే ఎమెన్‌కు ఈజిప్టు ఆయుధాలు సరఫరా చేసిందన్న వార్తలను ఆ పత్రిక ఖండించింది.

ఎమెన్, సౌదీ అరేబియా వైనికులు ఎమెన్‌లో ప్రవేశించడానికి యత్నించారని అయితే వారిని విప్లవ సేనలు తీవ్రంగా ప్రతిఘటించినవని ఆ పత్రిక తెలియజేసింది.

సమితి కార్యదర్శికి ప్రిన్స్‌హసన్ టెలిగ్రాం

ఎమెన్‌లో వాస్తవ పరిస్థితిని వివరిస్తూ ఎమెన్ సింహాసనానికి వారసుడనని చెప్పుకొంటున్న ప్రిన్స్‌హసన్ సమితి ప్రధాన కార్యదర్శి ఉ-థాంట్‌కు, జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు జఫ్రుల్లాఖాన్‌కు టెలిగ్రాంలు పంపారని అమ్మాన్‌లోని ఎమెన్ దౌత్య కార్యాలయం మొన్న రాత్రి ప్రకటించింది.

విప్లవకారులు దౌర్జన్య చర్యల ద్వారా పరిపాలిస్తున్న నగరాలలో తప్ప మిగిలిన ప్రజలు తనను బలపరుస్తున్నారని ఆయన తన టెలిగ్రాంలో పేర్కొన్నారు

ఎమెన్‌లోని రాజరిక కార్యాలయం కూడా అరబ్‌రాజులకు, రాజ్యాధినేతలకు ఇటువంటి టెలిగ్రాంలు పంపినట్టు ఆ కార్యాలయం తెలియజేసింది.

తన తండ్రి ప్రవాసంలో ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారని కూడా ప్రిన్స్ హసన్ ప్రకటించారు

ప్రిన్స్‌హసన్ సోదరుడు స్వర్గీయ ఇమామ్ అహమ్మద్‌తో ఘర్షణపడి 18 మాసాలక్రితం ఏడెన్ వెళ్ళిన మతాధిపతి హ్వాద్ మహమ్మద్ సయాఫీ ఈ ప్రభుత్వానికి ప్రధానిగా నియమించినట్టు ప్రిన్స్‌హసన్ ప్రకటించారు.

తాను తన తండ్రి ఇతర రాజకుటుంబ సభ్యులు కొందఱతులు వారి కలలనుకొనే సమిత్తు ఎమెన్‌లో ప్రవేశించడానికి ప్రయత్నిస్తామని ప్రిన్స్ హసన్ చెప్పారు.

ఎమెన్‌లో బ్రిటన్, సౌదీ అరేబియాలు

[మిగతా 8 వ పేజీలో]

కేరళలో కాంగ్రెసు మంత్రివర్గ విస్తరణ

కొత్త మంత్రి శ్రీ నాయర్‌చే ప్రమాణస్వీకారం

తిరువేంద్రం, అక్టోబర్ 9—

కొట్టాయంనుంచి కేరళ అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. పి. గోవిందన్ నాయర్ నేడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన నియామకంతో శ్రీ ఆర్. శంకర్ నాయకత్వాన గల కాంగ్రెసు మంత్రివర్గం సభ్యుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం 8 గంటలకు రాజభవన్‌లో శ్రీ నాయర్‌చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఇతర ఆదుగురు మంత్రులు, అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.

ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నిన్న రాత్రి మాట్లాడుతూ శ్రీ గోవిందన్ నాయర్‌కాకి మంత్రివర్గంలో కొత్త సభ్యుల నియామకం జరగబోదని తెలియజేశారు.

మంత్రుల పోర్టుఫోలియోల పునర్విభజన గురించి త్వరలోనే ప్రకటన జరుగుతుందని ఆయన అన్నారు.

నిన్నరాత్రి ముఖ్యమంత్రి గృహంలో జరిగిన సమావేశంలో కొత్తమంత్రిగా శ్రీ ఎం. పి. గోవిందన్ నాయర్‌ను నియమించడానికి నిర్ణయాన్ని తీసికొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ శంకర్, ఇతర మంత్రులు, కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. కె. గోవిందన్ నాయర్ పాల్గొన్నారు.

శ్రీ గోవిందన్ నాయర్ మంత్రివర్గ సభ్యులలో చిన్నవారు. ఆయన 1951లో యువ జన కాంగ్రెసులో ప్రవేశించి ప్రజా సేవ ప్రారంభించారు. ఆయన 1950 లో అధ్యక్షుడుగా నమోదు పొందారు. భారత్ సేవక్ సమాజ్ కార్యక్రమాలలో ఆయనకు శ్రద్ధ కలదు. పెక్కు కార్మిక సంఘాలకు అధ్యక్షులు కూడా.

శ్రీ గోవిందన్ నాయర్ నాయర్ సేవా సంఘం డైరెక్టర్ల బోర్డు సభ్యులు.

1960 ఫిబ్రవరి 22 వ తేదీన అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు మిశ్రమ మంత్రివర్గంలో ఎనిమిదిమంది కాంగ్రెసు మంత్రులు, ముగ్గురు ప్రజా సోషలిస్టు మంత్రులు వున్నారు. కాంగ్రెసు మంత్రి శ్రీ వి. కె. వేలప్పన్ ఆగస్టు 26 వ తేదీన మరణించారు. పంజాబ్ గవర్నర్‌గా నియమితులైన శ్రీ పట్టం థానుపిళ్ళై సెప్టెంబర్ 25 వ తేదీన ప్రజాసోషలిస్టు ముఖ్యమంత్రిగా రాజీనామా చేశారు. మిశ్రమ మంత్రివర్గం నుంచి వైదొలగాలని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం తీసికొన్న నిర్ణయాన్ని అనుసరించి, మిగిలిన ఇద్దరు ప్రజాసోషలిస్టు మంత్రులుకూడా అక్టోబర్ 7 వ తేదీన మంత్రివర్గంనుంచి రాజీనామా చేశారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. కె. గోవిందన్ నాయర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, కేరళలో ప్రస్తుత కాంగ్రెసు మంత్రివర్గం సుస్థిరత్వాన్ని సాధించడమే తమ ఆకాంక్ష. ఆశ. ప్రయత్నమని చెప్పారు.

శ్రీ నాయర్ మొన్న రాత్రి ఇక్కడ ముఖ్యమంత్రితో, ఇతర మంత్రులతో సంప్రదించి జరిపారు.

మొత్తం 124 మంది సభ్యులుగల (ప్రస్తుతం మూడు స్థానాలు ఖాళీగావున్నవి) అసెంబ్లీలో కాంగ్రెసు బలం 61 మాత్రమే వున్నప్పుడు సుస్థిర మంత్రి వర్గాన్ని ఎలా సాధించగలరని ఒక విలేకరి ప్రశ్నించగా ఇప్పటి పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వాన్ని పతనం కావించడానికి తాము ఎట్టి చర్యనూ తీసికొనబోమని ప్రజా సోషలిస్టు నాయకులు ప్రకటించి వున్నారని, ఆ విషయాన్ని వారు స్పష్టంగానే చెప్పారని శ్రీ నాయర్ తెలిపారు.

ప్రస్తుతం స్వతంత్ర సభ్యుడుగా వున్న వెనుకటి ప్రజా సోషలిస్టు ఎం. ఎల్. ఏ శ్రీ టి. జనార్దనన్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి దరఖాస్తు పెట్టినారా అని ప్రశ్నించగా తనకు ఆ విషయం తెలియదని, కాని శ్రీ జనార్దనన్ కొన్ని మాసాల క్రితం కాంగ్రెసులో నాలుగు అణాల సభ్యుడుగా చేరారని శ్రీ నాయర్ వెల్లడించారు.

త్వరలో శ్రీ కె. కె. షా తిరువేంద్రం పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 — కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా వచ్చే వారం ఆఖరున తిరువేంద్రం వెడతారని భావిస్తున్నారు.

కేరళ మిశ్రమ ప్రభుత్వం నుంచి ఇద్దరు ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రులు వైదొలగడం వల్ల ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌కు తగు సలహా నివ్వడానికి శ్రీ షా తిరువేంద్రం వెడుతున్నారు

శ్రీ షా ఇక్కడినుంచి బయలుదేరి తిరువేంద్రం వెళ్ళకముందే వచ్చే వారంలో కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం జరుగుతుందని భావిస్తున్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ మంత్రుల రాజీనామావల్ల కేరళ ప్రభుత్వం సుస్థిరతకు దెబ్బ తగులబోదని శ్రీ షా పత్రికా విలేకరులతో అన్నారు.

పి. ఎస్. పి. మంత్రుల రాజీనామా ఆమోదం

తిరువేంద్రం, అక్టోబర్ 9—కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నిన్న ఇద్దరు ప్రజా-సోషలిస్టుపార్టీ మంత్రులు శ్రీ కె. చంద్రశేఖరన్, శ్రీ డి. దామోదరన్ పొట్టి మిశ్రమ మంత్రివర్గంనుంచి చేసిన రాజీనామాను అంగీకరించారు.

శ్రీ మన్నాత్ పద్మనాభన్ వైఖరి

వెనుకటి కమ్యూనిస్టుప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విమోచనోద్యమంలో ప్రధాన పాత్ర వహించిన నాయర్ సేవాసంఘం నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ నిన్న మాట్లాడుతూ, కేరళలో కాంగ్రెసు - ప్రజా సోషలిస్టు మిశ్రమ ప్రభుత్వం రద్దు కావడంతో తిరిగి కొత్త ఎన్నికలను జరపవలసిన అవసరం ఏర్పడినట్టు తాను భావించడం లేదన్నారు.

శ్రీ పద్మనాభన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు ప్రభుత్వాన్ని కొనసాగించాలని రాష్ట్రంలో సర్వత్రా కోరుతున్నారని, కాంగ్రెసుకు తన నైతిక సహకారం వుటుందని స్పష్టం చేశారు.

స్పీకర్‌కు శ్రీ చంద్రశేఖరన్ లేఖ

కేరళ మిశ్రమ ప్రభుత్వంనుంచి రాజీనామాచేసిన ప్రజాసోషలిస్టు మంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్ మంత్రివర్గంనుంచి ఇద్దరు పి ఎస్. పి మంత్రుల రాజీనామాపై అక్టోబర్ 10 వ తేదీన అసెంబ్లీలో ప్రకటన చేయవలసిందిగా అనుమతి నివ్వవలసిందిగా కోరుతూ, స్పీకర్‌కు ఒక లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

శ్రీ సంబూద్రిపాద్ ప్రకటన

పాలఘాట్, అక్టోబర్ 9—భారతకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రి

(మిగతా 2 వ పేజీలో)

దక్షిణ రొడీషియాలో విషమ పరిస్థితి

తొలగింపుకు బ్రిటన్ సమర్థవంతమైన చర్యలను తీసుకొనాలని శ్రీ ఖోస్లా విజ్ఞప్తి

ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల తీర్మానానికి సమితి ధర్మకర్తృత్వ సంఘం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 9—

దక్షిణ రొడీషియాలో పరిస్థితి విషమించకుండా బ్రిటన్ సత్వరమే సమర్థవంతమైన చర్యలను తీసుకొనాలని ఇండియా ప్రతినిధి శ్రీ ఇ ఎన్. ఖోస్లా నిన్న ఇక్కడ సూచించారు

సమితి ధర్మకర్తృత్వ సంఘం సమావేశంలో దక్షిణ రొడీషియా సమస్యపై శ్రీ ఖోస్లా ప్రసంగిస్తూ ఈ విజ్ఞప్తి చేశారు

నిర్బంధంలోవున్న దక్షిణ రొడీషియా నాయకులనందరిని జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జోషువా ఎన్. నోకోమాను సర్దుబాటుగా విడుదల చేయాలని ఇండియా, మరి 31 ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలు చేసిన తీర్మానాన్ని ధర్మకర్తృత్వ సంఘం నిన్నరాత్రి అత్యధిక మెజారిటీతో ఆమోదించింది.

దక్షిణాఫ్రికా, పోర్చుగీలు మాత్రం వ్యతిరేకించినట్టు చెప్పారు.

ఈ తీర్మానాన్ని ప్రస్తుతం జనరల్ అసెంబ్లీ ఆమోదానికి పంపిస్తారు.

శ్రీ ఖోస్లా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దక్షిణ రొడీషియాలో ఆందోళన పరిస్థితి కొనసాగుతున్నందుకు భారత ప్రభుత్వానికి ప్రజలకు విచారంగా వుందని అన్నారు.

సంఘం ప్రతినిధి శ్రీ ఇ ఆర్. కుమారస్వామి మాట్లాడుతూ ధర్మకర్తృత్వ సంఘం ఆమోదించిన తీర్మానం సత్వరంగా అమలు జరిగే విషయంలో బ్రిటన్ న్యాయ, నైతిక, అర్థిక శక్తిని వినియోగించాలని

"అక్కడ వరదలు ముంచుకు వస్తుంటే, ఇక్కడ మన్నా రా? కదలి వెళ్ళండి. గుండెలు కరిగేలా ఉపన్యాసా లివ్వండి."

1962 అక్టోబర్ 10 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : ఉ॥ 8-12
ద్వాదశి : తె॥ 5-13
ధనిష్ఠ : పు॥ 11-00
వర్జ్యం సా॥ 5-30నుంచి 6-57 వరకు

* * *

1962 అక్టోబర్ 11 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ త్రయోదశి
త్రయోదశి : రా॥ 1-45
శతభిషం : ఉ॥ 8-40
పూర్వాభాద్ర : తె॥ 5-53
వర్జ్యం పు॥ 2-20 నుంచి 3 55 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

చైనా యెత్తులు

"పడమటి సరిహద్దును గురించి మాత్రమే చర్చిస్తామనడం తగునా? తూర్పు సరిహద్దు సమస్య అంతకంటె ముఖ్యమైనది కాదా? అక్కడి పరిస్థితి ప్రస్తుతం తీవ్రరూపం ధరించలేదా? దాన్ని గురించి చర్చ జరప మనడానికి కారణమేమిటి?"—తాను కొత్తగా వ్రాసిన లేఖలో చైనా ఈ ధోరణిని అవలంబించింది.

తూర్పు సరిహద్దులో పరిస్థితి ప్రస్తుతం తీవ్రరూపం ధరించిన దనడం నిజమే! కాని, దీనికి బాధ్యత పూర్తిగా తనదే కాదా? మెక్‌మోహన్ శ్రేణిని తాను గుర్తించి వుండక పోయినా, దానికి దక్షిణప్రాంతం భారతదేశం అధీనంలో కలదు గనక, ఆ శ్రేణినే సరిహద్దుగా పరిగణించగలనని ఇదివరలో తానే చెప్పివుండలేదా? అయినా, అది ఒక బ్రిటిషర్ తనచిత్తం వచ్చినట్టు మ్యాప్‌పై గీసిన ఒక గీత అని ప్రస్తుతం తాను వాదించడ మేమి, ఆ సరిహద్దులో దురాక్రమణ చర్యలకు దిగడ మేమి న్యాయమా?

న్యాయమో, అన్యాయమో చైనాకు కావలసింది తనదిపై చేయి కావడం! పడమటి సరిహద్దులో లడఖ్ భాగాలను కొన్నింటిని అది ఆక్రమించుకొన్నది. "తూర్పు సరిహద్దు విషయంలో మా హక్కులను వదులుకొనడానికి మేము సిద్ధపడుతున్నాము కాబట్టి, పడమటి సరిహద్దులో మా స్వాధీనంలో గల ప్రాంతాలను మాకు విడిచిపెట్టండి" అని రెండు, మూడేళ్ళుగా అది వాదిస్తున్నది. ఈ వాదానికి మరింత బలాన్ని కూర్చుకొనడానికే ఇప్పుడు తూర్పు సరిహద్దులో మన భూభాగాలను కొన్నింటిని ఆక్రమించుకొనడానికి అది ప్రయత్నిస్తున్నది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొన్న పక్షంలో "తూర్పు సరిహద్దులో పరిస్థితి ప్రస్తుతం తీవ్రంగా లేదా? అయినప్పుడు దాన్ని గురించి ఎందుకు చర్చించరు?" అనే ప్రశ్నను పేయ్కింగ్‌లో చైనా దురుద్దేశ మేమిటో స్పష్టపడుతుంది.

మెక్‌మోహన్ శ్రేణిని నేటికైనా తాను అధిగమించలేనని లోకాన్ని నమ్మించడం కోసమే ఇటీవలి సంఘర్షణలు ఆ శ్రేణికి దక్షిణంలో జరగగా, అది దానికి ఉత్తరాన జరిగినట్లు అది ప్రకటిస్తున్నది. ప్రోటోకాలు బాలాలకై ఈ నెల 15వ తేదీని పెకింగ్‌కు ఇండియా ప్రతినిధులను పంపించవలె ననడం సంభాషణల ద్వారా వివాద పరిష్కారానికై తాను తాపత్రయపడుతుండగా భారత దేశం కలసిరావడం లేదని ప్రచారం చేయడం కోసం!

ఈ వెర్రిమొర్రి వేషాలను కట్టిపెట్టవలసిందిగా చైనాకు చెప్పడంలో భారత ప్రభుత్వం ఎంతైనా సముచితంగా వ్యవహరించింది. బెదిరింపులు, బూకరింపుల మధ్య రాయబారాలు జరగడం కల్ల. తన దురాక్రమణలో గల ప్రాంతాలనుంచి చైనా ముందుగా వైదొలగాలి. అప్పుడే దానితో సంభాషణలు కాదని అది మూర్ఖించినా, ముష్కరంగా వ్యవహరించినా, దెబ్బకు దెబ్బ తీయడం మనకు తెలియని పని కాదు!

కేరళ ప్రభుత్వం

కోపతాపాలకు కారణం లేక పోలేదు గాని, వాటిని కాంగ్రెసుపై చూపడంలో నేమి, కేరళ మిశ్రమ మంత్రి వర్గంనుంచి తప్పుకొనడంలో నేమి ప్రజా సోషలిస్టు పార్టీ విజ్ఞతతో ప్రవర్తించిందా అనే సందేహం కలుగుతున్నది. "పంజాబ్ గవర్నర్‌గా వెళ్ళడానికి మీరు సమ్మతిస్తారా?" అని శ్రీ థానుపిళ్లెను అడిగినప్పుడు ఆయన తన పార్టీని సంప్రతించి ఒక నిర్ణయానికి రావడం సముచితమై వుండేది కాని, తానే ఒక పార్టీగా, తన అభీష్టమే పార్టీ నిర్ణయంగా సంచరించే శ్రీ పిళ్లె ఎవ్వరినీ సంప్రతించకుండా తన సమ్మతిని తెలియజేయడం జరిగింది. ఇందుకు ఆయనపై ఆగ్రహాన్ని వెల్లడించడానికి మారుగా కాంగ్రెసును దుయ్యబట్టడం తగునా? మిశ్రమ మంత్రివర్గం నుంచి తప్పుకొనడం భావ్యమా?

"తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు" అన్నట్టుగా వ్యవహరించే శ్రీ థానుపిళ్లె ముఖ్యమంత్రి పదవినుంచి నిష్క్రమించడంతో కేరళ మిశ్రమ మంత్రివర్గం మరింత సాఫీగా, మరింత సమర్థంగా పరిపాలన సాగించడానికి సదవకాశం లభించింది. శ్రీ థానుపిళ్లె తనను కాలదన్నినతర్వాతనైనా, ఈ విషయాన్ని ప్రజా సోషలిస్టు పార్టీ గుర్తించ లేక పోవడం యెంతైనా శోచనీయం.

ఏమైనా, కాంగ్రెసు తనతో సహకరించిన మేరకు దానితో తాను సహకరించగలనని, కేరళ ప్రభుత్వంపై కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించ గోరుతున్న అవిశ్వాస తీర్మానాన్ని తాను సమర్థించబోనని ప్రజా సోషలిస్టు పార్టీ ప్రకటించడం ముదావహం. కమ్యూనిస్టు పార్టీ, ముస్లిం లీగ్‌లు కోరుతున్నట్టు, ఇప్పటిలో కేరళలో తిరిగి జనరల్ ఎన్నికలు జరపడం వాంఛనీయం కాదు. కేరళ రాజకీయరంగంనుంచి శ్రీ థానుపిళ్లె నిష్క్రమణ ఫలితంగా వెంటనే ఎన్నికలు జరిగితే, కాంగ్రెసు బలం తప్పక పెరుగుతుంది. అయినా, ఇంతలో తిరిగి మరెన్నికలు జరపడం అభిలషణీయం కాదు. కాంగ్రెసు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం జరిగితే, అది వేరే విషయం. అప్పుడది రాజీనామా పెట్టడ మేమి, జనరల్ ఎన్నికలకు ఉత్తరువు జరగడ మేమి సహజ పరిణామాలు కాగలవు కాని, ప్రజా సోషలిస్టు పార్టీ స్వీయ సహకారాలతో, వెదా, కనీసం దాని తాటస్థ్యంతో కాంగ్రెసు మంత్రివర్గం పరిపాలన కొనసాగించగలవరకు ప్రస్తుతపు శాసన సభను రద్దుచేసి, కొత్త యెన్నికలను జరప నక్కరలేదు.

ఒడుదుడుకులు లేకుండానే తాను ప్రభుత్వాన్ని కొనసాగించగలనని కొత్త ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఆశిస్తున్నారు ఇంతే కాదు. ప్రస్తుతం ప్రతిపక్షాలలో నున్నవారిలో కొందరు కాంగ్రెసులో చేరడానికి ఉత్సహిస్తున్నట్టుగా ఆయన ప్రకటిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసును బలపరచడమేమి, దాని పరిపాలనను సమర్థించడ మేమి రాష్ట్రాభివృద్ధి సాధనకు ముఖ్యావసరమనే భావం కేరళ రాష్ట్రంలో కలదనడానికి ఇది ప్రబల తార్కాణం స్వప్రయోజనాలను వీడి, కాంగ్రెసులో చేరాలని కోరుకొంటున్నవారి అభిప్రాయాలకు అంతగా విలువ నివ్వ నక్కరలేదని భావించేవారు కనీసం శ్రీ మన్నాత్ పద్మనాభన్ ప్రకటనకైనా విలువ నివ్వాలి. ఈ కేరళ కురువృద్ధుడు, ఈ ప్రజానాయకుడు ఇప్పుడు తిరిగి యెన్నికలు జరగ నక్కరలేదని, కాంగ్రెసు ప్రభుత్వం కొనసాగడమే ప్రజాభిమతమని స్పష్టం చేస్తున్నాడు

ప్రజాభిమతం ప్రకారం శ్రీ శంకర్ మంత్రివర్గం సుస్థిరంగా నిలవగలదని, రాష్ట్రాభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించి పురోగతిని సాధించగలదని విశ్వసిస్తున్నాము.

జిల్లా కాంగ్రెసు ఎన్నికల నిర్వహణాధికారులు

నియామకానికై ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 9—ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ తులసీదాసు జాదవ్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌లను నియమించే సందర్భంలో, జిల్లా కాంగ్రెసు కార్యవర్గి సభ్యులను, ఇతర ప్రముఖులను కలుసుకొని సంప్రతింపులు జరపడానికి, ఈ నెల 13 నుంచి 25వ తేదీవరకు రాష్ట్రంలో పర్యటిస్తారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గాలు సమావేశాలు జరిపి జిల్లా రిటర్నింగ్ ఆఫీసరును నియమించడానికి ముగ్గురు పేర్లను సూచించాలని అన్ని జిల్లా కాంగ్రెసు కమిటీలకు ఇంతకు ముందే ఆదేశాలు పంపినటు శ్రీ జాదవ్ మొన్న నిజామాబాద్ వగైరా వారికి తెలియజేశారు.

జిల్లా రిటర్నింగ్ అధికారుల జాబితాను ఈ నెల 29 వ తేదీనాటికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అందజేయ వలసి వున్నదన్నారు. ఆ రోజు జరిపే (అక్టోబరు 29) సమావేశంలోనే ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వానికి సంబంధించిన వివాదాలను పరిష్కరిస్తుంది.

శ్రీ జాదవ్ పర్యటన కార్యక్రమం: అక్టోబరు 13-నిజామాబాద్ ఆదిలాబాద్; 14-కరీంనగర్, వరంగల్; 15-ఖమ్మం, నల్లగొండ 16-సంగారెడ్డి. హైదరాబాద్; 20-మహబూబ్ నగర్, కర్నూలు; 22-చిత్తూరు, నెల్లూరు; 23 తెనాలి, విజయవాడ; 24-రాజమండ్రి, విశాఖపట్నం; 25- శ్రీకాకుళం. ఆ రోజు సాయంత్రానికి హైదరాబాద్ తిరిగి వస్తారు.

మలయా ప్రధాని కరాచీ పయనం

బొంబాయి, అక్టోబర్ 9 —మలయా ప్రధాని టుంక్ అబ్దుల్ రహమాన్ నేడుదయం ఇక్కడ నుంచి విమానంలో బయలుదేరి కరాచీ వెళ్ళారు. ఆయన పాకిస్తాన్‌లో పదిరోజులపాటు అధికారపర్యటన జరుపుతారు.

క్యూబా విషయంలో అమెరికా ఆందోళన

హాస్యాస్పదమని డాక్టర్ డార్టికాస్ విమర్శ

న్యూయార్క్, అక్టోబర్ 9—క్యూబావల్ల తమకు ప్రమాదం వాటిల్లగలదని అమెరికా భయాందోళనలు వెలిబుచ్చడం హాస్యాస్పదమని. ఉభయ దేశాల మధ్య వున్న విభేదాలను గురించి సంప్రతింపులు జరపడానికి తాము సిద్ధమేనని క్యూబా ప్రెసిడెంట్ ఆస్వాల్డో డార్టికోస్ నిన్న జనరల్ అసెంబ్లీలో ఉద్ఘాటించారు.

తమ దేశంపై దాడి చేయబోమని, తమ ప్రభుత్వాన్ని కూలదోయడానికి యత్నించబోమని అమెరికా హామీ ఇవ్వాలని క్యూబా ప్రెసిడెంట్ తన ప్రసంగంలో కోరారు.

డార్టికోస్ తన ప్రసంగం ముగించిన వెంటనే కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులు, కమ్యూనిస్టేతర ప్రతినిధులలో కొంతమంది సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు. ఆయన 90 నిముషాలపాటు ప్రసంగించారు.

క్యూబాపై దాడి చేయబోమని స్టీవెన్సన్ రెండు సంవత్సరాలక్రితం నోటిమాటలో హామీ ఇచ్చారని, అయితే వెన్వెంటనే అమెరికా క్యూబాపై దాడిచేసిందని. ఈసందర్భంలో తమ ప్రభుత్వ బాధ్యతను కెనెడీ కూడా అంగీరించారని అందువల్ల ఈసారి అంతకంటె గట్టి హామీ ఇవ్వాలని క్యూబా ప్రెసిడెంట్ కోరారు.

డార్టికోస్ వ్రసంగంఅనుకొన్నదానికంటె తక్కువస్థాయిలో వున్నదని ఆసియా ప్రతినిధి ఒకరు వర్ణించారు.

క్యూబా ప్రెసిడెంట్ ప్రధానంగా క్యూబా-అమెరికా సంబంధాలను గురించి ప్రసంగించారు. ఈ ప్రసంగంవల్ల కమ్యూనిస్టేతర రాజ్యాల ప్రతినిధివర్గాలలో క్యూబా వాదం పట్ల సానుభూతిని సృష్టించినట్టు కానవచ్చింది. డార్టికోస్ ప్రసంగం ముగిసిన తర్వాత డజీన అమెరికా రాజ్యాల ప్రతినిధులు ఆయనను అభినందించారు.

సమితి భవనం వెలువల క్యూబా ప్రదర్శకులను అదుపులో వుంచడానికి కొన్ని వందల మంది పోలీసులను నియమించారు. సమితి భవనంలో కూడా విస్తృతమైన రక్షణ ఏర్పాట్లు చేశారు.

అమెరికా, క్యూబాల మధ్య విభేదాలను గురించి సంప్రతింపులు జరపాలన్న క్యూబా ప్రెసిడెంట్ సూచనను స్టీవెన్సన్ త్రోసిపుచ్చుతూ అమెరికా ఖండంలో కమ్యూనిజం మనుగడను గురించి సంప్రతింపులు జరగవని అన్నారు.

చర్చలకు అమెరికా షరతులు

అమెరికాతోకాని, అమెరికన్ రాజ్యాల వ్యవస్థతోకాని సంప్రతింపులు జరగాలని కోరేముందు క్యూబా సోవియెట్ యూనియన్‌తో సంబంధాలకు తెగతెంపులు చేసుకోవాలని స్టీవెన్సన్ స్పష్టపరిచారు.

డార్టికోస్ ప్రసంగానికి జవాబు ఇచ్చే హక్కును తాను వినియోగించుకొనబోనని క్యూబా సోవియెట్ యూనియన్‌తో సంబంధాలకు తెగతెంపులు చేసుకోవాలని స్టీవెన్సన్ స్పష్టపరిచారు.

డార్టికోస్ ప్రసంగానికి జవాబు ఇచ్చే హక్కును తాను వినియోగించుకొనబోనని క్యూబా ప్రతినిధి ఒకరు వర్ణించారు.

క్యూబా ప్రెసిడెంట్ ప్రధానంగా క్యూబా-అమెరికా సంబంధాలను గురించి ప్రసంగించారు. ఈ ప్రసంగంవల్ల కమ్యూనిస్టేతర రాజ్యాల ప్రతినిధివర్గాలలో క్యూబా వాదం పట్ల సానుభూతిని సృష్టించినట్టు కానవచ్చింది. డార్టికోస్ ప్రసంగం ముగిసిన తర్వాత డజీన అమెరికా రాజ్యాల ప్రతినిధులు ఆయనను అభినందించారు.

సమితి భవనం వెలువల క్యూబా ప్రదర్శకులను అదుపులో వుంచడానికి కొన్ని వందల మంది పోలీసులను నియమించారు. సమితి భవనంలో కూడా విస్తృతమైన రక్షణ ఏర్పాట్లు చేశారు.

అమెరికా, క్యూబాల మధ్య విభేదాలను గురించి సంప్రతింపులు జరపాలన్న క్యూబా ప్రెసిడెంట్ సూచనను స్టీవెన్సన్ త్రోసిపుచ్చుతూ అమెరికా ఖండంలో కమ్యూనిజం మనుగడను గురించి సంప్రతింపులు జరగవని అన్నారు.

క్యూబా సాయుధబలాల మంత్రి హెచ్చరిక

క్యూబాపై దాడికి అమెరికా ఏ రూపంలో ప్రయత్నించి నప్పటికీ అది విఫలమౌతుందని క్యూబా సాయుధ బలాల మంత్రి రావుల్ కాస్ట్రో మొన్నరాత్రి క్యూబాలో హెచ్చరించారు.

తమ సోషలిస్టు దేశం రక్షణకోసం తమ కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి క్యూబా ప్రజలు సిద్ధంగా వున్నారని ఆయన అన్నారు.

లాటిన్ అమెరికన్ ఫ్యూనిసర్వీస్‌లో ఉన్నట్టుగా

రాష్ట్రంలో చిన్ననీటి వనర్ల అభివృద్ధికి తీవ్ర కృషి

రానున్న మూడేళ్ళలో ఏటా అయిదు కోట్లు ఖర్చు చేస్తామని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

విద్యుచ్ఛక్తి పథకాలపై తృతీయ ప్రణాళికలో మొత్తం 50 కోట్ల రూపాయలు వినియోగించనున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, అక్టోబర్ 9—

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో మిగిలిన మూడు సంవత్సరాలలో చిన్న నీటివనర్ల అభివృద్ధికి యేటా అయిదుకోట్ల రూపాయల సొమ్మును ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

చిన్న నీటివనర్ల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నుంచి హెచ్చుగా సహాయాన్ని పొందడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

ఇక్కడికి సుమారు 64 మైళ్ళ దూరంలో వున్న కారేడులో చిన్న జిల్లా పరిషత్ హైస్కూలుకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. శాసన సభ్యులు శ్రీ ఎన్. చెంచురామానాయుడు సభకు అధ్యక్షతవహించారు.

కారేడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

కారేడు రైతుల విజ్ఞాపన

తాము కడప నందేళ్ళుగా అనుభవిస్తున్న మన్నేరు, ఉప్పుచేరు జలాలలో తమ వాటాను పునరుద్ధరించాలని కోరుతూ కారేడు రైతులు మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

కారేడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాల అభివృద్ధి వివేదికను చదివారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కాయశక్తులా కృషి చేస్తున్నదన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో 69 విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపై 50 కోట్ల రూపాయల సొమ్మును వినియోగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిందని ఆయన అన్నారు.

ఇంతవరకు రాష్ట్రంలో 3,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరిగినది. మరి 9,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింప జేయాలని కోరుతున్నారని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ సౌకర్యాలను విస్తరింపజేయాలని ప్రజలు కోరుతున్నందుకు హర్షాన్ని ప్రకటిస్తూ, ధనాభావం దృష్ట్యా ఈ పథకాలకు ప్రభుత్వం ముందు వెనుకలను నిర్ణయించవలసి వున్నదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

ఇరిగేషన్ వివాదం విషయమై రైతులు చేసిన విజ్ఞాపనను పరిశీలించగలనని మంత్రి వాగ్దానం చేశారు.

ప్రజలలో అత్యధిక సంఖ్యాకులకు క్షేమాన్నికూర్చే పథకాన్ని తాను తప్పక అంగీకరించగలనని ఆయన అన్నారు.

కారేడు హైస్కూల్‌కు ఉదారంగా విరాళ మిచ్చినందుకు శ్రీ పి. వెంకటసుబ్బయ్యచెట్టిని మంత్రి అభినందించారు.

నెల్లూరులో దొంగ రవాణా వస్తువులు

రు. 21 వేల విలువగలవి స్వాధీనం: అయిదుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, అక్టోబర్ 9—దొంగ రవాణా చేయబడిన సుమారు ఆరువేల రూపాయల విలువచేసే వస్తువులను ఇక్కడి శ్రీ నివాస అగ్రహారంలోని ఒక గోడౌన్‌లో వున్నట్టు కస్టమ్స్, సెంట్రల్ ఎక్సయిజ్ పోలీసులు కనుగొన్నారని తెలియవచ్చింది.

ఈ సందర్భంలో సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్‌శాఖవారు ఒక కారును కూడా స్వాధీనపరచుకున్నారు.

గత ఆదివారంరాత్రి సుమారు 15 వేల విలువగల దొంగిరవాణా వస్తువులను, హరనాథపురంలో వున్నవారని స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంలో అయిదుగురిని కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ వస్తువులలో, కొన్ని విదేశీ వస్తువులు, పెర్ఫ్యూమరీ మెటీరియల్‌లు వున్నాయిట. దీనిపై దర్యాప్తు కొనసాగుతున్నది.

క్రీగోళ్ళపాలను ప్రారంభిస్తూ అయన పైవిధంగా అన్నారు.

గత ఏడాదిలో క్యూబాపై జరిగిన దురాక్రమణలో ఖయీదీలైన పదకొండువందల మంది విడుదల కావాలని అమెరికా వాంఛిస్తే దాని విలువను అమెరికా చెల్లించాలని అయన ఉద్ఘాటించారు.

ఢిల్లీలో సంస్కృత విద్యాపీఠం

కేంద్రమంత్రి డాక్టర్ శ్రీమాలి చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— సంస్కృత భాషలో ఉన్నత విద్యను అభ్యసించడానికి, పరిశోధనలు జరపడానికి ఉద్దేశించి, స్థాపించిన సంస్కృత విద్యా పీఠానికి, కేంద్ర విద్యా మంత్రి నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

ఈ విద్యాపీఠాన్ని, అఖిలభారత సంస్కృత సాహిత్య సమ్మేళనం వారు స్థాపించారు. ఈసంస్థ బీహారులోని దర్భాంగా సంస్కృత విశ్వవిద్యాలయానికి అనుబంధం చేశారు.

ఈ సందర్భంలో డాక్టర్ శ్రీ మాలి ప్రసంగిస్తూ, భారతదేశంలో సాంస్కృతిక సమైక్యాన్ని సాధించడానికి సంస్కృతభాష ఎంతగానో తోడ్పడినదని అన్నారు.

గత రెండు శతాబ్దులుగా ఇది అణగారిపోయినప్పటికి, భారత సంస్కృతి తిరిగి పునరుజ్జీవింపబడిన దాది, తిరిగి తన స్థానాన్ని చేడుకొనగలిగినదని చెప్పారు.

భారతీయుడు సంస్కృత భాషను అధ్యయనం చేయకపోవడమంటే, అతని విద్యాభ్యాసం పూర్తికానట్టేనని తాను భావిస్తున్నానన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ మాట్లాడుతూ, వచ్చే పదేళ్ళకు లోపుగా ఈవిద్యాసంస్థ సంస్కృత భాషను అధ్యయనం చేయడానికి అంతర్జాతీయ కేంద్రంగా రూపొందగలదని ఆశిస్తున్నానన్నారు.

తొమ్మిదేళ్ల తర్వాత వ్రాసినవారికే చేరిన ఉత్తరం

పార్వతీపురం, అక్టోబరు 9— పార్వతీపురం నివాసి శ్రీ గుండ్ల బన సత్యనారాయణ 1953 వ సంవత్సరం సెప్టెంబర్ 28 వ తేదీన కలకత్తాలోని ఒక కంపెనీ పేర రిజిస్టర్ కవరు ఒకటి పంపారు.

అయితే, ఆ కవరు తిరిగి 9 సంవత్సరాలకు పంపినవారికే తిరిగి వచ్చింది.

హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇంగ్లీషు నాటక ప్రదర్శన

మధ్యాహ్న భోజన పథకం సహాయార్థం

హైదరాబాద్, అక్టోబర్ 9—హైదరాబాద్-సికింద్రాబాద్ నగరాలలో మధ్యాహ్న భోజన పథకం సహాయార్థం అమెరికన్ సాంస్కృతిక కేంద్రం వారిచే శ్రీ యస్. హెచ్. బెర్మాన్ రచించిన "రెండవ మనిషి" అనే ఇంగ్లీషు వ్యంగ్య నాటకాన్ని ఈ నెల 11 వ తేదీన రవీంద్ర భారతిలో ప్రదర్శిస్తారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయుటలో తగిన ఆర్థిక వనరులను చేహుడుకొనవలసి పాఠశాలల నాటక ప్రదర్శన ద్వారా వచ్చిన నిధులను యిస్తారు. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు డాక్టరు వి. సి. వామన్‌రావు ఈ కార్యక్రమాలకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

"ఎన్నికల కమీషనర్ పార్టీలను గుర్తించరాదు"

శాసనసభలలో "విప్" పద్ధతి రద్దు కావాలనికూడా తెనాలి సభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, అక్టోబర్ 9—

శాసనసభలలో "విప్" పద్ధతిని తొలగించాలని ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పక్ష రహిత ప్రజాస్వామ్యవాదుల మహాసభ తీర్మానించింది.

స్థానిక టి. హెచ్. ఎస్. స్కూలులో జరిగిన ఈ మహాసభకు శ్రీ గోరా అధ్యక్షత వహించారు.

రాష్ట్రంనలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు అనేక మందికర్చలలో పాల్గొన్నారు. చర్చలలో పాల్గొన్నవారిలో ఈ క్రింది ప్రముఖులున్నారు.

శ్రీయుతులు ఎం. వి. రామమూర్తి (బాపట్ల), టి. దేవకీనందన్‌రావు (విజయనగరం), డాక్టర్ జి. వి. కృష్ణారావు (పొన్నూరు), లవణం (విజయవాడ), ఎ. గోపాలకృష్ణమూర్తి (తెనాలి). ఎం. వి. బ్రహ్మం (చీరాల), వెంకటకృష్ణారావు (వి. ఎస్. ఆర్. కాలేజి), ఎం. పి. రమణయ్య, పిన్నయ్య (ఒంగోలు), కొల్లా సుబ్బారావు (పెడనూరు), ఎం. వి. రవణయ్య, ఎం. చక్రపాణి (తెనాలి).

ఈ క్రిందివారితో సమన్వయ సాధన సంఘాన్ని ఏర్పరచమని సమావేశంలో వేరొక తీర్మానం చేశారు:

శ్రీయుతులు గోరా, టి. దేవకీనందన్‌రావు, ఎ. సాంబశివరావు, వి. నాగేశ్వరరావు, ఎం. సి. వెంకటరెడ్డి. సి. హెచ్. రామారెడ్డి, ఎ. గోపాలకృష్ణమూర్తి, లవణం, కె. శివరామరెడ్డి.

శ్రీయుతులు లవణం, కె. శివరామరెడ్డిగారలు కన్వీనర్‌లుగా వ్యవహరిస్తారు. ఇతర సభ్యులను అవసరాన్నబట్టి కో-ఆప్ చేసుకొనడానికి ఈ సంఘానికి అధికార మివ్వబడింది.

ఏర్పేరీకరణ అవసరమని, అందుకై వివిధ సమస్యలను చర్చించి ప్రజాభిప్రాయాలకి విడుదల చేయడానికి ఒక ముసాయిదాను రూపొందించడానికి ఒక సంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు కె. శివరామరెడ్డి(కన్వీనర్), గోరా, బి. నాగేశ్వరరావు, జి. సాంబశివరావు, టి. హెచ్. హనుమంతరావు, కె. జనార్దనేశ్వరరావు ఎం. వి. రామమూర్తి ఈ సంఘంలో సభ్యులు శ్రీ జి. వి. కృష్ణారావు, డాక్టర్ చంద్రశేఖర్‌గారలు వీరికి సలహాదారులుగా వుంటారు.

రాష్ట్రీ, కేంద్ర శాసన సభలలో పార్టీ విధానాన్ని గుర్తించరాదని, ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలను గుర్తించరాదని. వాటికి ప్రత్యేకమైన ఎన్నికల గుర్తులను కేటాయించరాదని, రాష్ట్రీపరిగానీ, గవర్నర్లుగానీ పార్టీ నాయకులను గుర్తించరాదని. శాసన సభలలో బ్లాక్ పద్ధతిలో కూర్చొనడాన్ని రద్దు చేయాలని, నియోజకవర్గం పద్ధతిలో కూర్చొనడాన్ని ప్రవేశపెట్టాలని, "విప్" పద్ధతిని తొలగించాలని మరికొన్ని తీర్మానాలు చేయబడ్డాయి.

శాసనసభలలో సభానాయకులను "స్పీకర్లను" ఎన్నుకొనే పద్ధతిలో ఎన్నుకొనాలని కూడా సూచించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి హైదరాబాద్ రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 18 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు.

ఆయన 14 వ తేదీన హైదరాబాద్‌నుంచి బొంబాయి విమానంలో వెళ్తారు. తిరిగి 18 వ తేదీకి న్యూఢిల్లీ చేరుకుంటారు.

దొంగతనంగా బ్లేడుల రవాణా

నెల్లూరులో ఎనిమిదిమంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, అక్టోబర్ 9— మద్రాసు నుంచి ఇక్కడికి రెండు కార్లలో దొంగరవాణా చేసిన సుమారు 4500 రూపాయలు విలువచేసే బ్లేడులను ఇక్కడ అన్నపూర్ణ హోటల్‌లో సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు స్వాధీనం చేసికొన్నారు. ఈ సంఘటనతో సంబంధం వున్న మార్వాడీ వర్తకులని చెప్పబడే శంకర్‌లాల్, ఎస్. కె. వర్మ, మరి ఆరు మందిని, అన్నపూర్ణ, రాఘవ విహార్, అజంతాహోటల్స్‌లో వుండగా అరెస్టుచేశారు, పై కార్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చాలాకాలంగా ఇక్కడ దొంగ వస్తువుల వ్యాపారం చేస్తున్న, పై వ్యక్తులు దొంగ వస్తువులు దాచి వుంచిన హరనాథపురం, శ్రీనివాస అగ్రహారం ప్రాంతాలపై కూడా ఎక్సైజ్ శాఖ వారు దాడి చేసినట్టు తెలుస్తున్నది.

సెంట్రల్ ఏక్సైజ్ శాఖ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ షరీఫ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పై గుంపు స్థానికంగా అప్పుడే కొన్ని బ్లేడుల అమ్మకం సాగించిందని, ఈవిషయం తెలిసి ఎక్సైజ్ శాఖ ఆ ప్రాంతాలలో దాడి జరిపి వస్తువులను స్వాధీనం చేసికొన్నదని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో 8 మంది అరెస్టు

30 గాలన్ల దొంగసారా జప్తు

హైదరాబాద్, అక్టోబర్ 9— జూద మాడుతున్నారని, అక్రమంగా రిక్షా అమ్ముకున్నారనే నేరాలపేరిపై సుల్తాన్ బజార్ పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ యం. వెంకటరెడ్డి మొన్న బుధవారంనాడు ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వందకిల్లు సీసాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆసిఫ్‌నగర్ సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ భాసింఖాన్ సబ్ ఇనస్పెక్టరు శ్రీ చెంకట్రామిరెడ్డి ఈ నెల 6 వ తేదీన 30 గాలన్ల దొంగసారాను, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.

విజయవాడలో కలరా

నివారణకు మునిసిపాలిటి చర్యలు

విజయవాడ, అక్టోబరు 9 — విజయవాడలో కలరా వ్యాధికి గురియైన కేసులు అనేక ప్రాంతాలనుంచి వస్తున్నాయని పురపాలక సంఘం ప్రజారోగ్య శాఖ అధికారికి తెలియజేస్తున్నారు.

పట్టణంలో తగు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తతగా వ

సమష్టి మార్కెట్ చర్చలు:

ఇండియా, పాకిస్తాన్‌లతో వాణిజ్యం ఒప్పందం

కుదుర్చుకొనేవరకు సుంకాల నిబంధనల అమలు నిలుపుదలకు శ్రీ హీత్ సూచన

బ్రస్సెల్స్, అక్టోబర్ 9—

ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకొనేవరకు, వాటి విషయంలో విదేశీ సుంకాల నిబంధనల అమలును నిలుపుదల చేయాలని బ్రిటిష్ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిన్న సూచించారు

ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ వర్తకుల సభపై సమష్టి మార్కెట్ మంత్రి మండలికి శ్రీ హీత్ తన నివేదికను సమర్పిస్తూ, బ్రిటన్ మార్కెట్‌లో చేరిన వెంటనే ఇండియా, పాకిస్తాన్, సింహళాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేవరకు ఆరు యూరోపియన్ రాజ్యాలు బహిరంగంగా సంప్రతింపులు జరపాలని చెప్పారు.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరిన తర్వాత మార్కెట్‌కు మూడు ఆసియన్ రాజ్యాలకు మధ్య వుండే సంబంధాలపై గత జూలైలో జరిగిన ఒప్పందాన్ని రెండు అనుబంధ ప్రకటనల ద్వారా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాలతో వాణిజ్య తర్చలు ప్రారంభించడానికి అవసరమైన లోగట్టాకు మొదటి ప్రకటన పంబంధించినదై వుండాలని ఈ తర్చలు బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరిన వెంటనే జరగాలని ఆయన చెప్పారు.

మూడు ఆసియన్ రాజ్యాలకు, సమష్టి మార్కెట్ రాజ్యాలకు మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదిరేవరకు ఆ దేశాల విషయంలో విదేశీ వాణిజ్య నిబంధనల అమలును నిలిపివేయడానికి శాశ్వత ప్రకటన వర్తించాలని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాల ఆందోళన ఆర్థికమైనదే కాని రాజకీయమైనది కాదని, తమ విదేశీ చెల్లింపుల కొరత క్రమక్రమంగా పెరుగగలదని వారు భయపడుతున్నారని ఆయన అన్నారు.

యూరోపియన్ ఆర్థిక వ్యవస్థతో ఇప్పటికే సంబంధ బాంధవ్యాలున్న 18 ఆఫ్రికన్, మలగాసీ రాజ్యాలు వ్యవస్థలో చేరిన షరతులను నైజీరియా, ఘనా, టాంగనీకాలు వ్యతిరేకించడాన్ని గురించి శ్రీ హీత్ ప్రస్తావించారు.

నైజీరియా విషయంలో తమ దేశం కూడా పాకిస్తాన్ స్థితిలోనే వున్నదని లాగోస్ నాయకులు భావిస్తున్నారని ఆయన అన్నారు.

బ్రిటన్ సమష్టి మార్కెట్ రాజ్యాల మధ్య తర్చల కార్యక్రమం విషయంలో ఇప్పటి నుంచి క్రిస్టమస్ వరకు అయిదు మంత్రివర్గ సమావేశాలు జరగాలని ఆయన ప్రతిపాదించారు.

అక్టోబర్ మాసాంతంలో జరిగే సమావేశంలో బ్రిటిష్ వ్యవసాయ సమస్యలను గురించి, ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాల ఎగుమతుల భవిష్యత్తును గురించి కొన్ని ఉత్పత్తులపై సుంకాలను రద్దు చేయాలన్న లండన్ విజ్ఞప్తిని గురించి పరిశీలన జరపాలని ఆయన చెప్పారు.

శ్రీ హీత్ నివేదికను నిన్న తర్వాత ఆరు యూరోపియన్ రాజ్యాల మంత్రులు బ్రిటిష్ ప్రతిపాదనలను పరిశీలించడానికి ప్రత్యేకంగా సమావేశమైనారు.

హీత్ ప్రతిపాదనకు సమష్టి మార్కెట్ రాజ్యాల వైముఖ్యం

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక విషయమై బ్రిటిష్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ చేసిన ప్రతిపాదనలను ఆరు సమష్టి మార్కెట్ రాజ్యాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై తర్చించారు.

మూడు ఆసియన్ రాజ్యాల విషయంలో విదేశీ వాణిజ్య నిబంధనల అమలును నిలిపివేయాలన్న ప్రతిపాదనకు వీరు వైముఖ్యాన్ని వెల్లడించినట్లు సన్నిహిత వర్గాలు తెలియజేసినవి.

అయితే బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరిన వెంటనే ఇండియా, సింహళం, పాకిస్తాన్ దేశాలకు యూరోపియన్ ఆర్థిక వ్యవస్థ మధ్య సమగ్రమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకొనడానికి తర్చలు జరగాలన్న సూచనను వారు అంగీకరించారు.

జపాన్ నుంచి ఉక్కు రేకుల కొనుగోలు

టోక్యో, అక్టోబర్ 9—ప్రపంచ బ్యాంకు ఋణ సహాయంతో జపాన్‌నుంచి మూడు వేల టన్నుల ఉక్కు రేకులను కొనుగోలు చేయడానికి ఇండియా సంసిద్ధంగా వున్నదని భారత ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా ఇటీవల జాపనీస్ అధికారులకు తెలియజేశారు.

అయితే తమకు కావలసిన ఇతర ఉక్కు సామానుల విషయంలో జపాన్ ఫునఃపరిశీలన జరపాలని ఆయన ఒక షరతు పెట్టారని ఇక్కడి వాణిజ్య వర్గాలు తెలియజేసినవి.

పాకిస్తాన్‌కు ప్రజాస్వామ్య రాజ్యాంగం

ప్రెసిడెంట్ రూపొందించాలని సుహ్రవర్దీ అభ్యర్థన

ఢాకా, అక్టోబర్ 9—పాకిస్తాన్‌ను ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడానికి గల మార్గాలను రూపొందించవలసిన బాధ్యత ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌దేనని నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ హెచ్. ఎస్. సుహ్రవర్దీ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆయన మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రజల విషయంలో తన బాధ్యతలను నెరవేర్చడానికి తాను ఇక్కడకు వచ్చానని అయనచెప్పారు.

తనకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమంలేదని, ప్రజాస్వామ్య రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడమే తన కర్తవ్యమని సుహ్రవర్ద ఉద్ఘాటించారు.

ఆయన కొద్ది రోజులపాటు ఇక్కడ వుంటారని అనుకొంటున్నారు.

తూర్పు జర్మనీతో రష్యా శాంతిసంధి

కృశ్చెవ్, బ్రెజ్నెవ్‌ల పునరుద్ఘాటన

తూర్పు బెర్లిన్, అక్టోబర్ 9— తూర్పు జర్మనీలో ప్రత్యేకంగా శాంతి ఒడంబడికకు కుదుర్చుకొనాలని రష్యా వాంఛిస్తున్నదని రష్యా ప్రధాని కృశ్చెవ్, ప్రెసిడెంట్ బ్రెజ్‌నెవ్‌లు మొన్న పునరుద్ఘాటించారు.

తూర్పు జర్మనీ డెమొక్రటిక్ రిపబ్లిక్ 17 వ వార్షికోత్సవం సందర్భంగా తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ పంపిన సందేశంలోవారు పైవిధంగా పేర్కొన్నారు

పశ్చిమ బెర్లిన్‌లో యదాపూర్వక పరిస్థితిని సృష్టించడానికి, రెండవ ప్రపంచ యుద్ధం అవశేషాలను పూర్తిగా తుడిచివేయడానికి వీలుగా శాంతిసంధి కుదుర్చుకొనాలని రష్యా వాంఛిస్తున్నట్టు రష్యానాయకులు తమ సందేశంలో పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో అమెరికా రాయబారి నివాస భవన నిర్మాణానికి తోడ్పడిన 450 మంది పనివారలను మొన్న గాల్‌బ్రేత్ దంపతులు సత్కరించిన సందర్భంలో తీసిన ఫొటో. ఇందులో తాపీ పనివారల పిల్లలకు రాయబారి దంపతులు ఆట వస్తువులను పంచిపెట్టడం చూడవచ్చు

స్వతంత్ర రాజ్యంగా ఉగాండా అవతరణ

కొత్త ఆఫ్రికన్ రాజ్యానికి రష్యా గుర్తింపు

కంపాలా (ఉగాండా), అక్టోబర్ 9—

68 సంవత్సరాలపాటు బ్రిటిష్ పాలన క్రింద వున్న ఉగాండా గత అర్ధరాత్రి స్వతంత్ర రాజ్యంగా అవతరించింది.

ఉగాండా స్వాతంత్ర్యాన్ని పొందిన దని సూచిస్తూ రాత్రెట్లను, మందుగుండు సామగ్రిని విశేషంగా పేల్చారు. యూనియన్ జాక్ పతాకాన్ని క్రిందికి దించివేశారు.

బ్రిటిష్‌రాణి తరపున ఈ స్వాతంత్ర్యోత్సవానికి కెంట్ ప్రభువు, ఆయన సతీమణి హాజరైనారు.

68 ఏండ్లపాటు బ్రిటిష్ రక్షణక్రింద వున్న ఉగాండా ఆఫ్రికాలో 83 వ స్వతంత్ర రాజ్యంగా రూపొందింది.

ఉగాండా కొత్త రాజధాని కంపాలాలో జరిగిన ఉత్సవంలో బ్యాండుబృందం జాతీయ గీతాన్ని ఆలాపించింది.

ఉగాండాకు రష్యా గుర్తింపు

సోవియెట్ యూనియన్ ఉగాండాను గుర్తించినట్టు "టాస్ వార్తాసంస్థ" ప్రకటించింది.

ఉగాండాతో సహకారాన్ని పెంపొందించుకొనడానికి తాము సిద్ధంగా వున్నామని ప్రధాని కృశ్చెవ్ ఒకతంతినికూడా పంపారు

డాక్టరేట్ ప్రదానం

హైదరాబాద్, అక్టోబర్ 9—ఉస్మానియా విశ్వవిద్యాలయకళాశాలలో చారిత్రక విషయ అధ్యాపకులు శ్రీ ముక్కామల రాధాకృష్ణశర్మకు, వాస్తుశిల్పం, తెలంగాణాలోని కాకతీయుల దేవాలయ శిల్పంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి పి. హెచ్. డి. యివ్వడానికి నిర్ణయించారు.

ఎడెన్‌లో తీవ్ర పరిస్థితులు

[1 వ పేజీ తరువాయి]

దు రాక్రమణ జరుపుతున్నవని విప్లవ ప్రభుత్వం అధినేత కర్నల్ అబ్దుల్లా సలాల్ నిన్న ఫిర్యాదు చేశారు.

విదేశాల సహాయంలేకుండానే విదేశీయుల దురాక్రమణకు కొత్త ప్రభుత్వం ప్రతిఘటింపగలదని సలాల్ ప్రకటించారు.

"హసిద్, బకీల్" కొండజాతులవారలోగడ ప్రభుత్వంకో అవిసీతిని, అన్యాయాన్ని ఇప్పటికీ తెచ్చుకొనలేని అయన అన్నారు.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ఖండన

ఎడెన్‌కు బ్రిటన్ ఆయుధాలను సరఫరా చేస్తున్నదని మధ్య ప్రాచ్యంలో వ్యాపించిన వార్తలు "పూర్తిగా అసత్యాలని" లండన్‌లోని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి నిన్న ఖండించారు.

ఎడెన్‌రిపబ్లిక్‌ను గుర్తించడానికి బ్రిటన్ సిద్ధంగా వున్నదా అని ప్రశ్నించగా ఆ విషయమై ఒక నిర్ణయం తీసుకొనడానికి తగిన సమాచారం తమకు లభ్యం కాలేదని అయన సమాధాన మిచ్చారు.

ఎడెన్‌కు ఆరబ్‌రిపబ్లిక్ సైనిక సహాయము అందజేస్తుందన్న వార్తలపట్ల ఆ ప్రతినిధి తన విస్మయం వ్యక్తపరిచారు.

ఎడెన్ అంతర్జాతీయ వ్యవహారాలలో విదేశీ జోక్యాన్ని గురించి సమితిలో అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి చేసిన హెచ్చరికను గురించి ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు.

దక్షిణ అరేబియా సమాఖ్య సైనికుల లొంగుబాటు

దక్షిణ అరేబియా సమాఖ్య నుంచి సైనికులను తీసుకొని వస్తున్న మూడు శకటాలు నిన్న ఉదయం ఆంగ్లో-ఎడెన్ సరిహద్దులను దాటి ఎడెన్‌లో ప్రవేశించినవని సానా రేడియో నిన్న పేర్కొన్నది. అయితే ఆ సైనికులు తమంతట తాముగా కొత్త ప్రభుత్వానికి లొంగిపోయారని కూడా ఆ రేడియో తెలియజేసింది.

సౌదీ అరేబియా ప్రభుత్వ ప్రకటన

ఎడెన్ సైనికులకు, సౌదీ అరేబియన్ సైనికులకు మధ్య సాయుధ సంఘర్షణ జరిగిందన్న వార్తలను ఖండిస్తూ సౌదీ అరేబియన్ ఉద్యోగి చేసిన ప్రకటనను మక్కారేడియో నిన్నరాత్రి ప్రసారంచేసింది.

ఉభయ దేశాలు సరిహద్దులో సైనికులను కేంద్రీకరిస్తున్నాయన్న వార్తలను కూడా ఆ ప్రకటనలో ఖండించారు.

దక్షిణ అరేబియా సమాఖ్య రక్షణశాఖ ప్రకటన

తమ సైనిక దళాలు ఆయుధాలతో ప్రవేశించాయని సానా రేడియో చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవని దక్షిణ అరేబియా సమాఖ్య రక్షణశాఖ నిన్నరాత్రి ఖండించింది

ప్రిన్స్ హసన్ సేనల పురోగమనం

ఎడెన్‌లో ఉత్తర, తూర్పు దిశల నుంచి తిరుగుబాటు దారుల వైపుగా తన సేనలు పురోగమిస్తున్నవని ప్రిన్స్ హసన్ తమకు ఒక సందేశం పంపారని వాషింగ్టన్‌లోని ఎడెన్ దౌత్య కార్యాలయం నిన్న ఇక్కడ ప్రకటించింది. ఆ సేనలు ఎటువంటి ప్రతిఘటన లేకుండా పురోగమిస్తున్నదని కూడా ప్రిన్స్ హసన్ తన సందేశంలో పేర్కొన్నారట.

చట్టరీత్యా ఎడెన్‌పాలకుడు హసన్ అని, తాత్కాలికంగా కొన్ని ప్రాంతాలను తమ అధీనంలో వుంచుకొన్న తిరుగుబాటుదారులను గుర్తించరాదని ఆ దౌత్య కార్యాలయం విదేశాలకు విజ్ఞప్తి చేసింది.

విదేశాలతో ఎడెన్ కొత్త ప్రభుత్వం దౌత్య సంబంధాలు

తమ ప్రభుత్వాన్ని గుర్తించిన అన్ని దేశాలతోను సన్నిహిత దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొనడానికి తాము నిర్ణయించుకొన్నట్టు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

విప్లవ సమితి అధినేత కర్నల్ అబ్దుల్లా సలాల్ ఈ ప్రకటన చేశారు.

ఇది ఇలా వుండగా దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకొనడానికి విదేశాలు చేసే సాంకేతిక సహాయాన్ని, ప్రత్యేకించి ఇచ్చే బహుమతులను, ఋణ సౌకర్యాలను స్వీకరిస్తుందని ఉపప్రధాని అబ్దుల్‌రహ్మాన్ ప్రకటించారు.

అరిఫర్ ముస్లిం యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా పదవీ విరమణ చేస్తున్న కర్నల్ బి. హెచ్. జైదీ అక్టోబర్ 9 వ తేదీన మాట్లాడుతూ ఆ యూనివర్శిటీ భవిష్యత్తు దేశ పురోభివృద్ధిపై ఆధారపడి వుందన్నారు.

మాస్కోలో అమెరికా దౌత్య కార్యాలయ ఉద్యోగి అరెస్టు

గూఢచారి చర్యలు జరుపుతున్న నేరంపై

మాస్కో, అక్టోబర్ 9— గూఢచారి చర్యలు జరుపుతున్నాడన్న నేరారోపణపై లెనిన్‌గాడ్‌లో అరెస్టు చేయబడిన అమెరికా దౌత్య కార్యాలయంలో సైనికోద్యోగిని అమెరికా వెనక్కు పిలిపించాలని రష్యా మొన్న కోరింది.

ఆ సైనికోద్యోగి అక్రమ చర్యలలో పాల్గొన్నాడన్న రష్యా ఆరోపణలను అమెరికా దౌత్య కార్యాలయం ఖండించింది. అయితే అతను సాధ్యమైనంత త్వరలో స్వదేశం వెడతాడని కూడా అమెరికా దౌత్య కార్యాలయం తెలియజేసింది.

స్మిత్‌ను అక్టోబర్ 2 వ తేదీన లెనిన్‌గాడ్‌లో అరెస్టు చేశారు. అతని దగ్గర మ్యాప్‌లు, గూఢచారి చర్యలకు ఉపయోగపడే "నోట్సు" లభించినదని రష్యా తన ప్రకటనలో పేర్కొన్నది.

విదేశ సహాయంపై రాజీ బిల్లు

అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, అక్టోబర్ 9— అమెరికా ప్రతినిధుల సభ మొన్న విదేశ సహాయం విషయంలో రాజీ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదించిన మొత్తం ప్రెసిడెంట్ కెనెడీ కోరిన మొత్తానికి పందకొట్లడాలర్లు తక్కువ.

విదేశాలకు 490 కోట్ల డాలర్లు సహాయం అందజేసే బిల్లును ఆమోదింపవలసిందిగా ప్రెసిడెంట్ కెనెడీ కోరారు.

విదేశ సహాయంలో ఈ కొలువల్ల విదేశ సహాయ కార్యక్రమాలకు విఘాతం వాటిల్లబోదని డెమోక్రేట్ సభ్యుడు పాస్మాన్ చెప్పారు.

ఇండియాకు జపాన్ చేస్తున్న సహాయం

అత్యంత ప్రధానమైనదని శ్రీ దేశాయ్ ప్రశంస

టోక్యో, అక్టోబర్ 9—

జపాన్ సహాయ, సహకారాలు ఇండియాకు అత్యంత ప్రధానమైనవని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

జపాన్ ఆర్థిక సంస్థల సమాఖ్య సమావేశంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ, ఇండియా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను జపాన్ ఎదుర్కొన్నందువల్ల వారినుంచి తామెంతో నేర్చుకొనవలసి వున్నదని అన్నారు.

ఆధునిక ఉత్పత్తి పద్ధతులద్వారా ఆసియా ఏమి సాధిస్తున్నదో జపాను రుజువుచేస్తున్నదని, ఇండియా అభివృద్ధి ప్రణాళికలకు ఋణ సహాయం చేయడం ద్వారా అది ప్రముఖపాత్ర వహిస్తున్నదని ఆయన చెప్పారు.

తమ దేశంలో పరిశ్రమలు స్థాపించే విదేశీయులకు భారత ప్రభుత్వం ఎక్కువ ప్రోత్సాహాన్ని యిస్తున్నదని ఆయన అన్నారు.

అయితే విదేశాలలోని ప్రయివేటు వ్యక్తుల పెట్టుబడిని ఆశించని అభివృద్ధికర కార్యక్రమాలపై తాము ఎక్కువ ధనాన్ని వినియోగిస్తున్నామని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని, రైల్వే సౌకర్యాలను ఎక్కువ చేయవలసివున్నందువల్ల ఉక్కు మొదలైన కీలక పరిశ్రమల విస్తరణకు ప్రయివేటు పెట్టుబడి చాలా తక్కువగా వుండడంవల్లనూ ఇండియా ఆర్థిక విస్తరణ పెట్టుబడులలో ప్రభుత్వం ప్రముఖ పాత్రను వహించవలసివస్తున్నదని ఆయన వివరించారు.

ఇండియా జపాన్ నుంచి సాంకేతిక సహాయాన్నే కోరుతున్నదా లేక, సాంకేతిక ఆర్థిక సహాయాలను కోరుతున్నదా అని అడుగగా రెండవ పద్ధతే తమకు లాభకరమని ఆయన అన్నారు

అలహాబాద్ దగ్గర గ్రామంలో కొట్లాట

ఎనిమిదిమంది మరణం: ఆరుగురికి గాయాలు

అలహాబాద్, అక్టోబర్ 9—మొన్న సాయంకాలం ఇక్కడికి సుమారు 20 మైళ్ళ దూరంలోవున్న శిల్లాపూరు గ్రామంలో రాత్రిళ్లలోని రెండు ముఠాలమధ్య జరిగిన కొట్లాటలో ఎనిమిదిమంది మరణించారని, మరి ఆరుగురు గాయపడినారని ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ఈ కొట్లాటలో మరణించిన వారిలో రిటైర్డు పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఒకడు. ఆయన ఒక ముఠాకు నాయకుడు.

ఈ కొట్లాటలో తుపాకులు, బల్లెములు, ఇతర ప్రాణాపాయకరమైన ఆయుధాలను ఉపయోగించారు.

చాలకాలంగా పరిష్కారం కాకుండా వున్న భూమి తగాయిదామే ఈ కొట్లాటకు కారణమట. పరిపాట కోయడానికి ఒక ముఠావారు బల్లెములతో, కర్రలతో చేను దగ్గరికి వెళ్ళారట. ఆ పొలంలో నాట్లు వేసిన రెండవ ముఠావారు ప్రతిఘటించారట. దాంతో జరిగిన కొట్లాటలో బల్లెములు, కర్రలను ఉపయోగించడంతోపాటు ఆరు రౌండ్లు తుపాకులు కూడా కాల్చారట.

ఒక పార్టీకి చెందిన అయిదుగురు, రెండవ పార్టీకి చెందిన ముగ్గురు వెంటనే మరణించారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని ఇక్కడి సివిల్ ఆసుపత్రిలోచేర్చారు.

పోలీస్ సూపరింటెండెంట్ ఈ కొట్లాట గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

"విదేశీయుల చేతులలో కీలుబొమ్మగా మారబోము"

దేశ రక్షణకు, సంక్షేమానికి ఎట్టి కష్టాలనైనా అనుభవించగలమని నేపాల్ రాజు ప్రకటన

ఇండియాతో తమ స్నేహ సంబంధాలు బెడిసే అవకాశం కలదట

ఖట్మాండూ, అక్టోబర్ 9—

నేపాల్ రక్షణకు, సంక్షేమానికి తాము ఎటువంటి కష్టాలనైనా భరిస్తామని, ఏ విదేశం చేతులలోను కీలుబొమ్మగా మారరాదని తాము నిశ్చయించుకొన్నామని రాజు మహేంద్ర నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

దసరా పండుగ సందర్భంలో ఒక సందేశమిస్తూ ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి తాము సిద్ధంగా వున్నామని, ఏ రూపంలోనూ ఇతరుల జెర్రిపులకు లొంగబోమని ఆయన ఉద్ఘాటించారు.

నేపాల్ తిరుగుబాటుదార్లకు ఇండియాలో సౌకర్యాలు కల్పించడంవల్ల ఉభయదేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశంవున్నదని ఆయన అన్నారు.

తన "పొరపాట్లను సరిదిద్దుకొనడానికి" ఇండియాకు ఇప్పటికీ అవకాశం వున్నదని ఆయన అన్నారు.

నేపాల్ ఎంతవరకు సహనం ప్రదర్శించగలదో ప్రపంచానికి తెలుసునని అయితే తమవల్ల విచ్ఛిన్నకర వైఖరిని అవలంబిస్తే దానిని ఎదుర్కొనడానికి ఎట్టి చర్యలు తీసుకొనడానికైనా తాము వెనుదీయబోమని మహేంద్ర పేర్కొన్నారు.

ఇండో-నేపాల్ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ ఇండియాతో సరియైన పద్ధతిలో సహృద్భావ, మైత్రీ పూర్వక సంబంధాలను కొనసాగించాలని నేపాల్ వాంఛిస్తున్నదని ఆయన అన్నారు.

ఆయన తన దసరా సందేశంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"కొన్ని శతాబ్దాలుగా ఇండియాతో మనకున్న స్నేహ సంబంధాలు దెబ్బతినడానికి అవకాశాలు కలవన్న విషయాన్ని దృష్టికి తీసుకొనిరావడానికి చింతిస్తున్నాను. నేపాల్ ప్రజల ప్రశాంత జీవిత గమనాన్ని అరికట్టడానికి యత్నిస్తున్న విద్రోహులకు ఇండియాలో రక్షణ వుండడమే దీనికి కారణం.

"ఇండియాలో తమకు లభిస్తున్న రక్షణతో నేపాల్ తిరుగుబాటుదార్లు నేపాల్ ప్రజల ప్రశాంత జీవనగమనాన్ని అరికట్టడానికి విచ్ఛిన్న కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

"తిరుగుబాటుదార్లు ఇండియాలో తమకు లభిస్తున్న ఆశ్రయంతో సంతృప్తిచెందక ఉభయదేశాల మధ్య ప్రస్తుతంవున్న సత్సంబంధాలను ద్వేషిస్తున్నారు. దాన్ని ఇండియా గుర్తించాలి. మన పొరుగునవున్న మిత్రదేశంపై అనుమానాలు రేకెత్తించాలని నేను ప్రయత్నించడం లేదు. వాస్తవ విషయాలను ప్రజలకు తెలియజేస్తున్నాను.

"అన్ని దేశాలతోను మైత్రి పూర్వక సంబంధాలను నెలకొలిపిన నేపాల్ ఎల్లలోను కీలుబొమ్మగా మారడానికి సిద్ధంగా లేదు."

ఇండియాను గురించి రాజు తనకుతానుగా ఇటువంటి తీవ్రమైన ప్రకటన లోగడ చేయలేదు.

నేపాల్ దిగుమతి చేసుకొనేవస్తువుల వినియోగంపై సాధ్యమైనన్ని నిర్బంధాలను విధిస్తూ నేపాల్ హోంశాఖ ఒక ప్రకటన విడుదలచేసిన తర్వాత రాజు ఈ సందేశాన్ని విడుదల చేశారు. పెట్రోల్, డీసెల్, కిరోసిన్‌ల వంటి నిత్యావసర వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని హోంశాఖ తన ప్రకటనలో పేర్కొన్నది.

తమ భూభాగంగుండా సరకుల రవాణాను ఇండియా నిషేధించిందన్న ఆరోపణల ఆధారంగా హోంశాఖ ఈ ప్రకటన చేసింది.

ఇండియాపట్ల నేపాల్ వైఖరిలో వచ్చిన మార్పును పరిశీలిస్తే ఏ దేశమైనా నేపాల్‌పై దురాక్రమణ జరిపితే తాము నేపాల్ తోడ్పడగలమని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ చేసిన ప్రకటనపట్ల ఆశ్చర్యపడవలసిన అవసరం లేదని పరిశీలకులు భావిస్తున్నారు.

మార్షల్ చెన్‌యీ ప్రకటనపట్ల కొంతమంది బహిరంగంగా హర్షం వెలిబుచ్చుతున్నారు.

దసరా ఉత్సవాల సందర్భంలో అక్టోబర్ ఏడవ తేదీన జరిగిన సభలో మైసూరు వ్యవసాయమంత్రి శ్రీ జి. నారాయణ గౌడా, మరి పదకొండుమంది కృషి పండిట్లకు బహుమతులను పంచిపెట్టినట్టు మైసూరు వార్త.

అధికార భాషపట్ల శ్రీ నెహ్రూ వైఖరి

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విమర్శ

పాట్నా, అక్టోబర్ 9— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడొక ప్రకటన చేస్తూ, ఇంగ్లీషు భాషను గెంటివేయడానికి చేస్తున్న ఆందోళన మూర్ఖత్వమని ఇటీవల ప్రధాని నెహ్రూ ఢిల్లీలో ఒక సభలో చేసిన ప్రసంగాన్ని విమర్శించారు.

"ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విదేశాల నుంచి వచ్చిన తరువాత నుంచి భాషా సమస్యపై అవలంభిస్తున్న విధానంపై జోక్యం కలుగచేసికొనడం అవసరమని నేను అభిప్రాయ పడుతున్నాను. రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యవలె. ఇది చాలా విచారింపదగిన విషయం. ప్రధాని నెహ్రూ ఈ విషయంలో జోక్యం కలిగించుకొనేటందు, అనవసర ఆవేశ కావేషాలకు దారితీస్తున్నవి" అని శ్రీ నారాయణ్ తన ప్రకటనలో చెప్పారు.

ప్రజాస్వామ్యంలో విభేదాలు, తర్చలు అనివార్యమని, కాని ప్రజాస్వామ్య జీవితం, సౌభాగ్యవంతంగా కొనసాగడానికి, ఇవి కొంత పరిమితిలో వుండడం అవసరమని ఆయన అన్నారు.

తాను ఎటువంటి వాడయినప్పటికీ మూర్ఖుడని పిలవబడడానికి ఏ వ్యక్తి అంగీకరించడని, ప్రధాన మంత్రి బహిరంగ సభలో ఇటువంటి భాషను వాడితే శాసన సభ్యులు కొద్ది బాధ్యతతో తమ కార్యకలాపాలు నిర్వర్తించడానికి ప్రజలు అంగీకరించడంలో ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.

ఉజ్బెక్‌స్తాన్‌లో భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం

మాస్కో, అక్టోబర్ 9—ప్రస్తుతం ఉజ్బెక్‌స్తాన్‌లో పర్యటిస్తున్న భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేడు ఉజ్బెక్ స్తాన్ విజ్ఞానశాస్త్ర అకాడమీ అధ్యక్ష వర్గాన్ని కలుసుకున్నది.

అక్కడ జరుగుతున్న కృషిని గురించి అకాడమీ ఉపాధ్యక్షులు వారికి వివరించినట్టు సోవియెట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

జనరల్ అసెంబ్లీలో అల్జీరియాకు స్థానం

ప్రపంచ సంస్థ చరిత్రలో అపూర్వ ఘట్టమని భారత ప్రతినిధి శ్రీ చక్రవర్తి ప్రశంస

న్యూయార్క్, అక్టోబర్ 9—

అల్జీరియాకు నిన్న ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లభించింది. ఇందుకు అమెరికా, రష్యా, ఇండియా, ఫ్రాన్సు మొదలైన దేశాలు తమ హర్షాన్ని వెలిబుచ్చాయి.

సమితిలో అల్జీరియాకు సభ్యత్వం లభించిందని ప్రకటించగానే జనరల్ అసెంబ్లీ ఫీఫ్ ప్రొటాకోల్ ప్రధాని బెన్‌బెల్లా నాయకత్వాన గల అల్జీరియా ప్రతినిధి వర్గాన్ని అసెంబ్లీలోని వారి స్థానానికి తోడ్కొని వెళ్ళారు.

అల్బేనియా, అర్జెంటీనా ప్రతినిధి వర్గాల మధ్య అల్జీరియా ప్రతినిధివర్గం స్థానాలు వున్నాయి.

అల్జీరియా సమితిలో ప్రవేశించడం తన చెంతో సంతోషంగా వున్నదని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ చెప్పగానే సభలో కరతాళధ్వనులు మిన్ను ముట్టినవి.

పెంచి విదేశాంగ మంత్రి మాస్కోవ్‌ది మార్షల్ అల్జీరియా ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానిస్తూ, పరస్పర ప్రయోజనాలకోసం అల్జీరియాతో సన్నిహిత సంబంధాలను వాంఛిస్తున్నామని అన్నారు.

ఇండియా ప్రతినిధి శ్రీ నీలియన్ చక్రవర్తి ప్రసంగిస్తూ ఇటీవల కాలాలలో అల్జీరియన్ ప్రజల మూడీన వైర్యాన్ని స్వాతంత్ర్యం కోసం తహతహలాడుతున్న వారిని ఉత్తేజితులను కావించగలవని అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన వేలాది అల్జీరియన్లకు ఆయన జోహార్లను అర్పిస్తూ అల్జీరియా సమితిలో ప్రవేశించడం ప్రపంచ చరిత్రలో అతి ముఖ్యమైన సంఘటన అని చెప్పారు.

అల్జీరియా రాజకీయంగా, ఆర్థికంగా పటిష్ఠవంతం కావాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

అల్జీరియా స్వాతంత్ర్యాన్ని పొంది సమితిలో ప్రవేశించడంపట్ల రష్యా, దాని మిత్రదేశాలు సంతుష్టి నొందినవని సోవియట్ యూనియన్ ప్రతినిధి శ్రీ మెన్షికోవ్ పేర్కొన్నారు.

అమెరికా, పాకిస్తాన్ సింహళం ప్రతినిధులు కూడా తమ హర్షాన్ని ప్రకటించారు.

అల్జీరియాకు సమితిలో స్థానం లభించడం పట్ల అల్జీరియన్‌లపై కొత్త బాధ్యత పడినదని, ఈ సంఘటన వారికి అత్యంత ప్రాముఖ్యమైనదని అల్జీరియా జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ పెర్హాత్ అ

"సమైక్యాన్ని సాధించే మహత్తరశక్తి సంగీతం"

జాతి, మత, భాషా విభేదాలకు అది అతీతమని డాక్టర్ రాధాకృష్ణన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

సమైక్యాన్ని సాధించేశక్తిగా సంగీతానికిగల ప్రాధాన్యత మిక్కుటమైనదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మొన్న ఇక్కడ కర్నాటక సంగీత సభ రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

మనకు గల ప్రసార సాధనాలలో సంగీతానికి అంతర్జాతీయ ప్రాముఖ్యత కలదని, సంగీతం భిన్నవర్గాలు, భిన్నాభిప్రాయాలు కలిగిన ప్రజల నందరిని, ఈ విభేదాలన్నింటిని మరిపింపజేసి ఒకచోట చేర్చగలదని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఈ సభలో మాట్లాడుతూ, మానవునికి విశాల దృక్పథం కలిగించే ప్రతిభ సంగీతానికి కలదని. భాష ప్రేక్షకుల పరిధులను సంగీతం అతిక్రమించగలదని అన్నారు. భాష మానవులలో విభేదాలు రేకెత్తించగా, సంగీతం వాటిని తొలగించి, ప్రజలలో సమైక్యం కలిగించిందని ఆయన అన్నారు.

దేశంలో పారంపర్య సంగీత కళా పోషణలో లోగడ సంస్థానాలు ప్రముఖ పాత్ర వహించినవని, ఇప్పుడు మన కళలు పెంపొందడానికి సహాయం చేయవలసిన బాధ్యత ప్రజలదని ఆయనచెప్పారు. సంగీతం కంటె కళలు ప్రజల అభిరుచులకు అనుగుణంగా వుండాలని ఆయన పలుకుతూ తనకు శాస్త్రీయ సంగీతం నుంచి జానపద సంగీతం వరకు అన్నిరకాలు ఇష్టమేనని అన్నారు.

ఈ కర్ణాటక సంగీత సభ రజతోత్సవాల ప్రారంభంలో నామగిరి పట్టెయి కృష్ణన్ బృందంవారు నాగస్వరం ఆలపించారు. రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా ఈ నాగస్వరం విన్నారు. ప్రసిద్ధ కర్ణాటక గాయకి ఎం. ఎల్. వసంత కుమారి సరస్వతీ ప్రార్థన చేశారు.

ఇక్కడ పదిహేను రోజులపాటు జరిగే కర్ణాటక సంగీత వుత్సవాలలో అనేక మంది ప్రసిద్ధ సంగీత విద్వాంసులు పాల్గొంటున్నారు.

కామన్ మార్కెట్ రాజ్యాలకు కొత్త ప్రతిపాదనలు

ప్రధాని మాక్మిలన్ ప్రకటన

లండన్, అక్టోబర్ 9—యూరపియన్ సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరే విషయమై కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన అంశాల దృష్ట్యా తాము కొన్ని కొత్త ప్రతిపాదనలు చేస్తున్నట్టు ప్రధాని మాక్మిలన్ నేడు ప్రకటించారు.

అత్యంత వివాదాస్పదంగా పరిణమించిన సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక సమస్యపై ఆయన పది పేజీలుగల ఒక కరపత్రాన్ని ప్రచురిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

వివాదాస్పదమైన ముఖ్యాంశంపై బ్రిటిష్ ప్రధాని ఈ విధంగా, ఈ రూపంలో తన అభిప్రాయాలను వెల్లడించడం ఇదే ప్రథమం.

కన్సర్వేటివ్ పార్టీ నాయకుడైన శ్రీ మాక్మిలన్ తనపార్టీ వార్షిక మహాసభ మరిమూడు రోజులలో జరగనున్నదనగా, ఈ కరపత్రాన్ని ప్రచురించారు.

ఈ కరపత్రం చివరి భాగంలో ప్రధాని చేసిన సూచన చాలా ముఖ్యమైనదని రాజకీయ వేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

శ్రీ మాక్మిలన్ కరపత్రం చివరలో ఇలా పేర్కొన్నారు.

"కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో రేకెత్తించబడిన అంశాల దృష్ట్యా తాము కొన్ని కొత్త ప్రతిపాదనలు చేయబోతున్నాము. ఈ సందర్భంలో త్వరిత నిర్ణయం జరగాలని మేము కామన్ మార్కెటు రాజ్యాలను వత్తిడి చేస్తున్నాము కూడా.

"త్వరలో సమానమైన ఒప్పందం ఖరారగలదని ఆశిస్తున్నాము. దాన్ని పార్లమెంటుకు సమర్పిస్తాము.

"సమష్టి మార్కెటు గైకొనే నిర్ణయాలు ప్రపంచ చరిత్రపై తిరుగులేని ప్రభావం కలిగి వుంటాయని నాకు తోస్తున్నది.

"ఇది చాలా క్లిష్టమైన సమస్య. కేవలం పాత చరిత్రను పట్టుకుని మనం ప్రాకులాడడంవల్ల ప్రయోజనం లేదు".

"నిరాయుధీకరణ ఒడంబడికను సాధించాలి"

సంతకాల ఉద్యమాన్ని వివరిస్తూ శ్రీ మిరాశ్‌కర్ ప్రసంగం

విజయవాడ, అక్టోబర్ 9— ప్రపంచ శాంతి సాధన మండలి విజ్ఞప్తి ననుసరించి అందరు సంతకాలు చేసి, నిరాయుధీకరణ ఒప్పందాన్ని సాధించే లక్ష్యంతో నెహ్రూ ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పడవలసిందిగా అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. మిరాశ్‌కర్ మొన్న ఇక్కడ జరిగిన భహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ శాంతిసాధన మండలి ఆధ్వర్యాన సంతకాల సేకరణోద్యమం నందర్భంలో శ్రీ మిరాశ్‌కర్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.

సభకు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు.

అమెరికా, రష్యాల విభేదాలు

నేడున్నంత తక్కువగా ఎన్నడు లేవని శ్రీ దేబర్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— అఖిలభారత కాంగ్రెస్‌మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ మొన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రెండు పెద్ద అణ్వస్త్ర రాజ్యాలైనఅమెరికా, రష్యాలమధ్య వున్న విభేదాలు నేడున్నంత తక్కువగా ఎన్నడూ లేవని అన్నారు.

ఇక్కడ గత జూన్ నెలలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక సభ నిర్ణయాలను అందజేయడానికై మాస్కో వెళ్ళిన గాంధీ శాంతి సంస్థ ప్రతినిధి వర్గానికి శ్రీ దేబర్ నాయకత్వం వహించారు.

రెండు దేశాల మధ్య అనేక విషయాలలో ఏకీభావంవున్నప్పటికి కూడా, తుది ఒప్పందం జరుగకపోతే అది చాలా విచారకరమైన విషయమని ఆయన అన్నారు.

ఇరాన్ భూకంపంలో అరుగురి మృతి

టెహరాన్, అక్టోబర్ 9— ఇరాన్‌లోని అహ్మదాబాద్ గ్రామంలో గత శుక్రవారం రాత్రి భూకంపం సంభవించిన సందర్భంగా ఆరుగురు మరణించారని. చాల మంది గాయపడ్డారని తెలుస్తున్నదని మొన్న ఇక్కడ ఇరాన్‌పత్రిక "లయిన్ అండ్ రెడ్‌సన్"లో ప్రకటించబడింది. ఈ భూకంపంలో అస్తులకు వివరీతమైన నష్టం కలిగినట్టు ఆ ప్రకటన వివరించింది.

"నేపా ప్రాంతంనుంచి ముందు వైదొలగండి"

అప్పుడే చర్చలు జరపగలమని పెకింగ్ లేఖకు భారత ప్రభుత్వం జవాబు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

రక్షణ్య సరిహద్దులో ఇటీవల దురాక్రమణ జరిపిన ప్రాంతంనుంచి వైదొలగితేగాని చైనాతో ఏవిధమైన చర్చలు జరపబోమని భారత ప్రభుత్వం మొన్న పెకింగ్‌కు పంపిన లేఖలో తెలియజేసింది.

చైనా ప్రభుత్వం ఈనెల 3 వ తేదీన పంపిన పత్రానికి దీనిని సమాధానంగా పంపారు.

మక్‌మోహన్ రేఖకు దక్షిణంగా భారత భూభాగంలో చైనా సైనికులు ఇటీవల దురాక్రమణ జరిపిన ప్రాంతంనుంచి వైదొలగిన వెంటనే, ఇరువురికి ఆమోదయోగ్యమైన రీతిలో పెకింగ్‌లోగాని, ఢిల్లీలోగాని చర్చలు ప్రారంభించడానికి అవసరమైన ప్రయత్నాలు చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, ఇండియా పంపిన లేఖలో వివరించ బడింది.

ఇండియా చైనాకు పంపిన లేఖలో ఇంకా ఇలా తెలియజేసింది.

"అక్టోబర్ మూడవ తేదీన పెకింగ్‌లోని భారత రాయబారికి అందజేసిన పత్రాన్ని భారత ప్రభుత్వం పరిశీలించింది.

"ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికై తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించడానికి చైనా స్వతంత్రించింది. సరిహద్దు సమస్యపై ఇరుదేశాలమధ్య వున్న విభేదాలను పరిష్కరించడానికి నిర్మాణాత్మకమైన చర్యలు జరపడానికై రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసభూతమైన వాతావరణం కల్పించడానికి ఈ ప్రాథమిక చర్య అవసరం. కాని, తాము ఏకపక్షంగా బల ప్రయోగం ద్వారా మార్చివేసిన సరిహద్దులో యథాతథ స్థితికి లేవడానికై తగు చర్యలు తీసుకోవాలన్న విషయమై పరిశీలన జరపడానికి చైనా ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఇటువంటి అనిశ్చిత స్థితిలో ఎటువంటి చర్యలైనా ఏవిధంగా కొనసాగగలవు?

"చర్చలు, సంప్రదింపులు జరపడానికి తాము సంసిద్ధులమని భారత ప్రభుత్వం అనేకసార్లు తెలియజేసింది. ప్రథమంగా ఉద్రిక్త స్థితిని సడలించి, పరస్పరవిశ్వాసాన్ని కలిగించే వాతావరణం సృష్టించడానికై తగు మార్గాలు అన్వేషించాలని. అనంతరం ఈ అనుకూల వాతావరణంలో వుభయ ప్రభుత్వాల మధ్య సరిహద్దుసమస్యపై వివాదాలను పరిష్కరించడానికి నిర్మాణాత్మకమైన చర్చలు, ప్రతిపాదనలు చేయాలని ఇండియా కోరుతున్నది.

"ఈ చర్చలు, సంప్రదింపుల విషయంలో భారత ప్రభుత్వ విధానం విస్పష్టమైనది. సూటిగా వుండేది. ప్రథమంగా ఉద్రిక్తత సడలించి, విశ్వాసం కలిగించే అనుకూల వాతావరణం సృష్టించడానికై చర్చించి, తగు నిర్ణయాలు అమలు జరపడం, అనంతరం అధికారుల నివేదికలప్రాతిపదికపై సరిహద్దు సమస్యను ఉభయ దేశాల ప్రభుత్వాలు పరిష్కరించుకొనడం. ఈ విషయంలో కుతంత్రం జరిపినా, స్వంచ్ఛి విధానాలు అవలంబిస్తున్నారు అని చైనా మాత్రమే."

ప్రధాని నెహ్రూతో మెక్సికో అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— ఇండియాలో అయిదురోజులపాటు అధికార పూర్వకంగా పర్యటన జరపడానికి మొన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన మెక్సికో ప్రెసిడెంట్ డాక్టర్ అడాల్ఫ్ లోపెజ్ మాట్యూస్ మొన్న రాత్రి ప్రధాని నెహ్రూతో రెండున్నర గంటలసేపు చర్చలు జరిపారు.

అంతర్జాతీయ పరిస్థితి, ఇండియా—మెక్సికో దేశాలకు సంబంధించిన సమస్యలు ఈ చర్చలలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ చర్చలలో ఇండియా తరపున విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూలు, మెక్సికో తరపున విదేశ వ్యవహారాల మంత్రి డాక్టర్ మాన్యుఎల్ టెల్లో, వాణిజ్య పరిశ్రమల మంత్రి డాక్టర్ రావుల్ సాలినాస్‌లూనాలో పాల్గొన్నారు

అంతకముందు ఉభయదేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకొనే విషయాన్ని గురించి ఇండియా అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా. మెక్సికో వాణిజ్యమంత్రి డాక్టర్ లూనాల మధ్య ఒకగంటసేపు చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ఉభయదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులుకూడా పాల్గొన్నారు.

ఇండియాలో తయారైన రైల్వే పరికరాలను (యింజన్లు మొదలైనవి) కొనుగోలు చేయడానికి మెక్సికన్ ప్రతినిధివర్గం, పత్తి, తోళ్ళు, టింక్ మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి భారతీయ ప్రతినిధి వర్గం ఈ చర్చలలో ఆసక్తిని చూపినట్టు తెలుస్తున్నది.

అబ్దుల్ ఖయూమ్ ప్రసంగాలపై నిషేధం

పాక్ ప్రభుత్వం ఉత్తర్వు

లాహోర్, అక్టోబర్ 9— ముస్లింలీగ్ మాజీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ ఆదు మాసాంపాటు బహిరంగంగా ఉపన్యసించరుండాను, పత్రికా ప్రకటనలు చేయకుండాను నిషేధిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం మొన్న ఉత్తర్వు జారీ చేసింది.

ఈ ఉత్తర్వు మొన్నటినుంచి అమలులోకి వచ్చింది.

ఆ షరతు క్రిందనే ఆయనను నిర్బంధం నుంచి నిన్న విడుదలచేయడం జరిగింది. పశ్చిమపాకిస్తాన్ ప్రభుత్వం తెలియజేసింది.

తి తెమ్మాల ప్రిజ్యుడులను సమీక్షించి కొన్ని నిర్ణయాలు చేయడానికి ప్రభుత్వం ఇద్దరు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించినదని పాకిస్తాన్ న్యాయశాఖమంత్రి చెప్పారు.

రాజకీయ పార్టీలపై నిషేధం వున్నంత కాలం తాను బహిరంగసభలో ప్రసంగించనని అబ్దుల్ ఖయూమ్ అంగీకరించారని ఆయన చెప్పారు. ఆయన ప్రస్తుతం లిక్విడ్ అను పత్రికలో అన్నారు.

తూర్పు జర్మనీ. క్యూబన్ రేడియో, టెలివిజన్ సంస్థలు, సాంకేతిక నిపుణుల పరికరాల వినిమయానికి వీలుగా కుదుర్పు కొన్న ఒప్పందంపై తూర్పు బెర్లిన్‌లో అక్టోబర్ నాలుగవ తేదీన సంతకాలు చేశాయి.

ఎన్నికల ట్రిబ్యునల్ విచారణ

శ్రీ సంజీవయ్యచే కౌంటరు దాఖలు

హైదరాబాద్, అక్టోబర్ 9—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ యస్ శ్రీనివాసాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్నికల ట్రిబ్యునల్ ముందు ఈ నెల 6 వ తేదీన శ్రీ దామోదరం సంజీవయ్య తమ కౌంటరును దాఖలుచేశారు.

తమపై మోపబడిన ఆరోపణలను తిరస్కరించడమే ఆ కౌంటరులో శ్రీ సంజీవయ్య వివరించారు.

శ్రీ సంజీవయ్యతరం రామచంద్రరావుపై వేసిన దావాలో కొంత ఆరోపించబడిన కొన్ని దాఖలులేసిన ఆర్జీపై తీర్పుకు న్యాయమూర్తి రిజర్వు చేశారు.

గుల్జారీ కమిషన్ సిఫారసులు

ఫాణిమంద్రి సభలో ఆచార్య రంగా విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబర్ 9—స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా మొన్న ఇక్కడ చిక్రమహోళులో ఏర్పాటయిన ఒక సభలో మాట్లాడుతూ, గుల్జారీ కమిషన్ నివేదికవల్ల నాగార్జునసాగర్ రెండవ దశ ఆగిపోయే దుస్థితికి వచ్చినదని అన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేస్తామని ప్రజలపై అదనపు పన్నులు వేస్తున్నారని. దానిని ప్రజలంతా వ్యతిరేకించాలని ఆయన చెప్పారు.

అధిక పన్నులకు వ్యతిరేకంగా స్వతంత్ర పార్టీ, కిసాన్ సభలు ఉద్యమం నడపడానికి ప్రయత్నిస్తున్నాయని. ఈ శిస్తులభారంభరించే వారిని మేల్కొల్పి జాగరూకతతో వుండేటట్టు చేయవలసిన బాధ్యత కార్యకర్తలపై వున్నదని ఆయన చెప్పారు.

ఈ సభకు శ్రీ టి. శ్రీరామనరసింహారావు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ ఎం. ఎ. బి ఎస్. ఆర్. శర్మ స్వాగతం పలికారు.

చిత్తూరు ఉపఎన్నిక చూపిన మార్గాన్ని 1967 వరకు గుర్తుంచుకొని ఆ ఎన్నికలలో చిత్తూరు నుంచి నేర్చుకొన్న గుణపాఠం ప్రతి ఇంటిలోటట్టు వ్యవహరించాలని ఆయన అన్నారు.

గాంధి జయంతి వారంలో గ్రామ గ్రామాలు ఆయన దోషనలు ప్రచారం చేయాలని, గాంధి సిద్ధాంతాలు ప్రస్తుత ప్రజాజీవితలో కానరావడంలేదని ఆయన చెప్పారు.

కీర్తిశేషులు సుబ్బరాయన్, పళ్ళంరాజు గార్ల మృతికి ఆయన సంతాపం ప్రకటిస్తూ, స్వతంత్రపార్టీ తరపున వారి కుటుంబాలకు సానుభూతిని సభ ద్వారా వెల్లడించారు.

బీహార్ ప్రభుత్వం అటవీ శాఖ వారు త్వరగా పెరిగే రకాలచెట్లను నాటే పథకాన్నే ప్రారంభించినట్లు ముజఫర్‌పూరు వార్త.

అస్సాంలో అక్రమంగా పాకిస్తానీల ప్రవేశం

దేశ భద్రతకే ఇది ప్రమాదంగా వున్నదని మద్రాసు గవర్నర్ శ్రీ మేతీ హెచ్చరిక

గౌహతి, అక్టోబర్ 9—

అస్సాంలో అక్రమంగా ప్రవేశిస్తున్న పాకిస్తానీలు దేశ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించారని, వారిని చట్ట ప్రకారం బయటకు పంపివేయాలని మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేతీ మొన్న ఇక్కడ హెచ్చరించారు.

భారత దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఈ పాకిస్తానీలు మూడు లక్షల మందికైగా వున్నట్టు అధికార వార్తలు తెలుపుతున్నవని శ్రీ మేతీ అన్నారు. కాని అనధికార అంచనాలనుబట్టి ఈ సంఖ్య ఏడున్నర లక్షలకు పైగా వున్నదని, ఆయన చెప్పారు.

ఇక్కడ జిల్లా లైబ్రరీ హాలులో గౌహతి పౌరులు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.

అక్రమంగా ప్రవేశిస్తున్న ఈ పాకిస్తానీల సమస్య, మత దృష్టితో చూడరాదని. ఇది దేశ భద్రతకు, ఈ భూభాగంలోని ప్రజలందరికీ సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

ఈ అక్రమ ప్రవేశదారులను వెదికి పట్టుకొనడానికి హిందువులు, ముస్లింలు, కొండజాతుల వారితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. 1961జనాభా రిజిస్టరులో నమోదు కానివారిని, ఋజువు పత్రాలద్వారా తాము భారతజాతీయులమైనట్టు ఋజువు పరచుకొనలేకపోయినచో వెంటనే చట్ట ప్రకారం ఇండియా నుంచి పంపివేయాలని శ్రీ మేతీ అన్నారు.

యజమాని, ఉద్యోగ వర్గాల సత్సంబంధాలు

దేశాభివృద్ధికి ముఖ్యమని బ్యాంకి సిబ్బంది మహాసభలో శ్రీ జి. ఎస్. రాజు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 9—

యజమానులు, ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడడం అభివృద్ధి చెందుతున్న మన దేశంలో చాలా అవసరమని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి ఎస్. రాజు మొన్న ఇక్కడ అఖిలభారత ఓవర్ సీస్ బ్యాంకి ఉద్యోగుల నవమ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

రైస్ మిల్లర్లు అసోసియేషన్ హాలులో జరిగిన ఈ సభకు దేశం నలుమూలల నుంచి సుమారు 200 మంది ప్రతినిధులు వచ్చారు.

సభకు సంఘం ప్రెసిడెంట్ శ్రీ జి నాగయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ అప్పారావు, కుమారి రమణ "వందేమాతరం" గేయాలాపనతో సభ ప్రారంభమైనది.

శ్రీ జి. ఎస్. రాజు ప్రారంభోపన్యాసమిస్తూ మనజాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో బ్యాంకి పరిశ్రమకు చాలా ప్రాధాన్య మున్నదని చెప్పారు.

ఈ సంఘం కార్యకర్తలు రాజకీయ వాదులు, పెలుసలివారు కారు. కేవలం ఉద్యోగులేనని తెలుసుకొని చాలా సంతోషిస్తున్నాను, పరిశ్రమలో శాంతి స్థాపన దీని లక్ష్యమని తెలుసుకొని మరింత ఆనందిస్తున్నానని ఆయన అన్నారు.

అభివృద్ధి చెందుతున్న మన దేశంలో పరిశ్రమలలో శాంతి అత్యవసరమని. యజమానులు, ఉద్యోగుల మధ్య సదుద్యోగ వున్నప్పుడే పరిశ్రమలో శాంతి నెలకొనగలదని ఆయన వివరించారు.

బ్యాంకి ఉద్యోగులు తమ పద్ధతి మార్చి ప్రజలపట్ల మర్యాదగాను, సౌజన్యంతోను వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు.

సహకార్యదర్శి శ్రీ జి. నాగయ్య ప్రసంగిస్తూ వట్టి నినాదాలు చేయడం కంటె అందరూ ఏదైనా మంచి పని చేసి చూపడం ఏ సంఘానికైనా బలమని అన్నారు. ఆ బలాన్ని సక్రమంగా వినియోగించాలిగాని దుర్వినియోగం చేయరాదని ఆయనఅన్నారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. వి. ఎస్. ప్రసాద్ స్వాగతం చెబుతూ ఇటీవల వెలువడిన దేశాయ్ అవార్డు వల్ల బ్యాంకి ఉద్యోగుల కోర్కెలు ఈ దేరవని విమర్శించారు.

ఎస్. ఆర్. ఆర్. కళాశాల అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ, శ్రీ ఆర్. వి. రామారావులు ప్రసంగించారు.

స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ కార్యదర్శి శ్రీ వి. వి. రాజు బ్యాంకి ఉద్యోగుల కష్టనిష్ఠురాలను గురించి వివరించారు.

సభ జయప్రదం కావాలని కోరుతూ నైస్ - ప్రసిడెంట్ డాక్టర్ మూ సేవ్ సేంద్ర ముఖ్యులు శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ సంజీవ, హాస్టల్ సహాస్యులు ఇబ్రహీం, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఎన్. రామచంద్రరెడ్డి, సి. వి. జి రాజు, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ వి. వి వరియన్ ప్రభృతులు సందేశాలు పంపారు.

"మేము కాంగ్రెస్ మంత్రివర్గాన్నే సమర్థిస్తాము"

రాజీనామా చేసిన కేరళ పి. ఎస్. సి. మంత్రుల ప్రకటన

త్రివేంద్రం, అక్టోబర్ 9—కేరళ మంత్రివర్గం నుంచి తాము రాజీనామా చేసినప్పటికీ, కాంగ్రెసు ప్రభుత్వానికి తాము "అనుకూల సహకారం" మిస్తామని శ్రీ కె. చంద్రశేఖరన్ అన్నారు.

ఈయన కేరళ మంత్రి వర్గంలో న్యాయ, దేవస్థాన శాఖల మంత్రిగా వున్నారు. శ్రీ దామోదరన్ పొట్టి పబ్లిక్‌వర్క్స్ మంత్రి.

మద్రాసు నుంచి రాగానే ఆయన కొంచెం సేపు పత్రికా విలేకరులతో మాట్లాడి. ఆ తరువాత వెంటనే రాజీనామా పత్రాన్ని అందజేసే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ శంకర్ వద్దకు సరాసరి వెళ్లారు.

కేరళ రెజిస్లేటర్ ప్రజా సోషలిస్టు పార్టీకి శ్రీ చంద్రశేఖరన్ నాయకుడు కూడా.

"అవిశ్వాస తీర్మానాన్ని సమర్థించబోము"

కేరళ మంత్రివర్గంపై కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని తమ పార్టీ సమర్థించబోదని ఆయన అన్నారు.

రెండు రోజులపాటు మద్రాసులో జరిగిన ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కేరళ పి. ఎస్. సి. మంత్రులు, కేరళ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. ఎమ్. కుట్టికృష్ణన్ నంబియార్ మొదలి సాయంత్రం త్రివేంద్రం వచ్చారు.

జాతీయ కార్యవర్గం నిర్ణయం వల్ల కేరళలో ప్రజా సోషలిస్టుపార్టీ తప్పక బలపడుతుందని ఆయన అన్నారు.

మిశ్రమ మంత్రి వర్గంలో తాముండడం వల్ల అటు రాష్ట్రానికిగాని. ఇటు పార్టీకిగాని ఏమీ ప్రయోజనం లేదని ఆయన చెప్పారు.

మంత్రివర్గం నుంచి రాజీనామా చేయాలని నిర్ణయించడంవల్ల కాంగ్రెస్ వల్ల తమకు ద్వేషం కలదనిగాని, దాన్ని గుడ్డిగా ఎదిరిస్తామనిగాని అర్థం చేసుకోవలదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ శంకర్ ప్రకటన

పి. ఎస్. సి. మంత్రుల రాజీనామా లేఖలను ఆమోదానికై గవర్నర్‌కు పంపగలనని కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు.

తాము మొత్తం మీద కాంగ్రెసునే సమర్థిస్తూ వుండగలమని వారు చెప్పినట్టు శ్రీ శంకర్ వెల్లడించారు.

చల్లపల్లి సమితిలో వ్యవసాయ మంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి విలేకరి)

చల్లపల్లి, అక్టోబర్ 9— ఈ రోజు ఈనెల 7 వ తేదీ ఉదయం విజయవాడనుంచి వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి కృష్ణాజిల్లా చల్లపల్లి సమితిలోని పక్కలగడ్డ గ్రామం చేరుకున్నారు.

మంత్రికి చల్లపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ అంకినీడుప్రసాద్ స్వాగతం చెప్పారు.

మంత్రి నాలుగు పర్లాంగులు పాదయాత్ర చేసి, హెలికాప్టర్ వద్దకు చేరారు. శ్రీ బలరామరెడ్డి హెలికాప్టర్‌లో 15 నిమిషాల పాటు అంతరిక్షంలో ఎగిరి క్రిమి నిర్మూలన పథకం అమలుజరిగే పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

పంచాయతీ సమితి కార్యాలయం ఆవరణలో జరిగిన బహిరంగసభకు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు.

రైతు క్షేమమే తన క్షేమంగా తలచి పని చేస్తున్న వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి గారిని శ్రీ అంకినీడు అభినందించారు.

చల్లపల్లి సమితి సమితి అధ్యక్షులు శ్రీ అంకినీడుప్రసాద్, పక్కలగడ్డ గ్రామ పంచాయతీ తరపున శ్రీ దాసరి నాగయ్య గార్లు సన్మాన పత్రాలను సమర్పించారు.

జాయింట్ రైతుబంధు శ్రీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చెల్లాజిల్లాల రైతులు క్రిమి సంహారి ఆధునిక పద్ధతులను అనుసరించాలన్నాడు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎం.వి. సుబ్బారావు పంచాయతీ రాజ్యం సాధిస్తున్న ప్రగతిని, ప్రజా సౌకర్యాలను వివరించారు.

మెదక్ జిల్లాకు శిస్తు రెమిషన్

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ బాగారెడ్డి అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబర్ 9—ఇటీవల కురిసిన వర్షాల వల్ల బాగా దెబ్బతిన్న కొన్ని తాలూకాలకు శిస్తు రెమిషన్ యివ్వవలసినదిగా ఈ నెల 8 వ తేదీన మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. బాగారెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

జిల్లా అంతా పర్యటించిన తదుపరి ఆయన ఒక ప్రకటన చేస్తూ అనేక యిళ్లు కూలి పోయాయని, అసంఖ్యాకంగా పూరి పాకలు వరదల పాలయ్యాయని వివరించారు. జహీరాబాద్ తాలూకాలో రెండు వంతెనలు కూలిపోయాయని కూడా ఆయన పత్రికటనలో తెలియజేశారు.

అన్ని తాలూకాలలోను ఖరీఫ్ పంట దెబ్బతిన్నదని కూడా ఆయన వివరించారు.

మెదక్ జిల్లాలో చౌక దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కూడా ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

భారత ప్రభుత్వం సాంస్కృతిక కార్యక్రమం కింద అమెరికాలోని లాస్‌వెగాస్‌లో భరతనాట్య ప్రదర్శనను యివ్వడానికి ప్రముఖ నర్తకి కుమారి కమల ఈ నెల 12 వ తేదీన అమెరికా వెళ్ళనున్నది.

పంచాయతీ తరపున శ్రీ దాసరి నాగయ్య గార్లు సన్మాన పత్రాలను సమర్పించారు.

జాయింట్ రైతుబంధు శ్రీ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చెల్లాజిల్లాల రైతులు క్రిమి సంహారి ఆధునిక పద్ధతులను అనుసరించాలన్నాడు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎం.వి. సుబ్బారావు పంచాయతీ రాజ్యం సాధిస్తున్న ప్రగతిని, ప్రజా సౌకర్యాలను వివరించారు.

విజయవాడలో కాంగ్రెస్ కార్యకర్తల పాదయాత్ర

విజయవాడ, అక్టోబర్ 9— విజయవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి నాయకత్వాన మొన్న ఉదయం ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల పాదయాత్ర జరిగింది.

ఈ సందర్భంలో 28 వ వార్డు (లబ్బీపేట)లో కాంగ్రెసు కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగింది.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి జాతీయ పతాకను ఎగురవేశారు.

ఆనంతరం శ్రీ చిట్టి అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సభ జరిగింది. ఆయన ఉపన్యసిస్తూ గాంధీజీ సందేశాన్ని ప్రజలకు అందజేయడానికి, ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఏర్పరచుకొనడానికి, వారిని సంఘటిత పరచడానికి, వారికష్ట నిష్ఠురాలను తెలుసుకొనడానికి ఈ పాదయాత్రలు వుద్దేశించబడినవని వివరించారు.

ఈ పాద యాత్రాదళం లబ్బీపేటనుంచి పడమటగూడెం, అక్కడి నుం

కుండల పరిశ్రమకు ప్రభుత్వం ప్రోత్సాహం

బంకమట్టినిమిత్తం చీరాల సమీపంలో ఏడు ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) చీరాల, అక్టోబర్ 9—

ప్రాతన గ్రామ పరిశ్రమలలో ఒకటైన కుండల పరిశ్రమకు రక్షణను, ప్రోత్సాహాన్ని కలుగజేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కుండలకు ఉపయోగించు బంకమట్టిని తెచ్చుకొనడానికై ఈపూరు పాలెం గ్రామంలో ఏడు ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వు జారీ చేసింది.

1960 డిసెంబరు 15 వ తేదీన జారీ కాబడిన ఈ ఉత్తరువు ఏ కారణంవల్లనో కుండల పారిశ్రామిక సహకార సంఘానికి ఈ నెల 10 వ తేదీన అందింది.

చీరాల ఏరియాలో ఈపూరుపాలెం, చీరాల, పేరాల, వెదుళ్ళపల్లి గ్రామాలలోని కుంభకార పారిశ్రామికులు మట్టి తెచ్చుకొనే భూములను కొందరు ఆక్రమించుకొని వ్యవసాయం చేయడం ప్రారంభించారు. అందుపై 1956 వ సంవత్సరంలో అప్పటి శాసన సభ్యులు శ్రీ వ్రేగడకోటయ్య ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తూ కొంత భూమిని ఇందుకోసం రిజర్వు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

పరిశ్రమశాఖ ఇంతకాలం తరువాత ఈ ఉత్తరువును మంజూరు చేసింది. ఈ మట్టి ఈ అయిదు గ్రామాల తాలూకా 110 కుటుంబాల వారికి ఉపయోగపడుతుంది. గాంధీ జయంతి పర్యటన సందర్భంలో ఈ ఉత్తరువు రావడం సర్వత్రా హర్షదాయకంగా వుంది.

బ్యాంకి సౌకర్యాల విస్తరణ

పాలకొల్లు రైసు మిల్లర్సు అభ్యర్థన

పాలకొల్లు, అక్టోబర్ 9 — బ్యాంకి సౌకర్యాలు యితోధికంగా ఏర్పాటుచేయాలని అర్థిస్తూ రైసు మిల్లర్సు అసోసియేషన్, కొప్పరికాయల వాణిజ్య మండలివారు ఈనెల నాల్గవ తేదీన ఆంధ్ర బ్యాంకి జనరల్ మేనేజరు శ్రీ టి. ఆర్. భగవత్ యిక్కడకు వచ్చిన సందర్భంలో మహజరును సమర్పించారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శాసనసభ్యులు శ్రీ ఆద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. రామచంద్రరాజు, కె. సూర్యనారాయణ, బోడిసెట్టి సూర్యారావు, ఎ. సత్యనారాయణ మూర్తి, కె. గోపాలకృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ వి. సూర్యరామచంద్రారావు వందన సమర్పణ చేశారు.

నల్లపాడు సమితి ఉపాధ్యక్షుని ఎన్నిక

గుంటూరు, అక్టోబరు 9 — నల్లపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ విప్పల శివరామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యక్షుని ఎన్నికకు శ్రీ పొన్నెగంటి వెంకటప్పయ్య పేరును శ్రీ ముక్కాల గురవారెడ్డి ప్రతిపాదించగా, దేవగిరి వీరారెడ్డి బలపరచారు. రెండవ అభ్యర్థి శ్రీ వుగ్గిరాల కోటేశ్వరరావు పేరును శ్రీ గుంటూరు వెంకటరెడ్డి ప్రతిపాదించగా శ్రీ వలిపేటి నాగేశ్వరరావు బలపరచారు. శ్రీ పొన్నెగంటి వెంకటప్పయ్యకు 15 వోట్లు శ్రీ కోటేశ్వరరావుకు 14 వోట్లు రాగా శ్రీ వెంకటప్పయ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

(5 వ కాలం తరువాయి)

మునిసిపాలిటీ వారు జాతీయ పారిశుద్ధ్య దినోత్సవం జరిపారు.

సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది అంతా కలిసి ఉదయానకొన్ని వీధులు బాగుచేశారు. సాయంత్రం కొన్నెల హాలులో జరిగిన బహిరంగ సభకు శ్రీ కొత్తివిడి లింగరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జాలాజీ దాస్ (వైస్ చైర్మన్) దామెర్ల వెంకటరావు డాక్టర్ కనకరాజు డి. సూర్యనారాయణ గారు ప్రసంగించారు.

గుంటూరులో

గుంటూరులో గాంధీ జయంతిని చాలా పెద్ద ఎత్తున నిర్వహించారు హిందూ కాలేజి, లయన్స్ క్లబ్, పురపాలక సంఘం, ఎ. సి. కాలేజి స్టాఫ్, కర్జన్ ఆసుపత్రి నర్సింగ్ స్టాఫ్, రోటరీ క్లబ్, జైహింద్ క్లబ్ మున్నగు సాంఘిక సేవా సంస్థలు మరికి పేటలలో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నాయి.

గుంటూరు లయన్స్ క్లబ్‌వారు తువ్వాళ్ళను పంచిపెట్టారు. మునిసిపల్ మాజీ శాసన సంరక్షణ అధికారులు ఇంటింటికి తిరిగి ఆరోగ్య రక్షణ పద్ధతులను వివరించారు.

రామిరెడ్డితోట మరికి పేటలో రోటరీ క్లబ్‌వారు. కుర్గుల్ ఆసుపత్రి సభ్యులు, జైహింద్ క్లబ్ సభ్యులు తువ్వ, సబ్బులు మిఠాయిలు పంచిపెట్టారు. మురుగుకాల్వలను శుభ్రపరిచారు

సాయంత్రం స్థానిక గాంధీ పార్కులో పారిశుద్ధ్యంపై ఆమెరికా సమాచారశాఖ సరఫరా చేసిన చిత్రాన్ని ప్రదర్శించారు.

కృష్ణా జిల్లా కిసాన్ సమ్మేళనం

విజయవాడలో 14 వ తేదీన కార్యకర్తల సమావేశం ఏర్పాటు

విజయవాడ, అక్టోబర్ 9—కృష్ణా జిల్లా కిసాన్ సమ్మేళనం కార్యకర్తల సమావేశం ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయం (విజయవాడ) లో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన ఆధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ గొతులత్సన్నగారలు సమావేశంలో పాల్గొంటారు. ఈసమావేశంలో కృష్ణా జిల్లా కిసాన్ సమ్మేళనానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంటారు సభ్యులను చేర్చుకొనుట, తదితర విషయాలను గురించికూడ చర్చిస్తారు.

పాలకొల్లు, అక్టోబర్ 9—ప్రఖ్యాత అ. శాస్త్రీయ నాట్యాచార్యులు శ్రీ కోరాడ నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యులు శ్రీ సుంకర శివరావు. శ్రీ ఎ. పాండురంగారావు గార్లకు రేపు ఇక్కడ లీలామహాల్‌లో సన్మానం జరుగుతుంది. ఈ సభకు శ్రీ ఆద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహిస్తారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల రిట్రెంచిమెంటు

పద్ధతికి స్వస్తిచెప్పాలని తెనాలి సభలో విజ్ఞప్తి

తెనాలి, అక్టోబర్ 9 — రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన తెనాలిలో విద్యుచ్ఛక్తి కార్మికుల సభ, ఈ నెల 4 వ తేదీన జరిగింది. ఈ సభకు రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహం (యం పి.) అధ్యక్షత వహించారు సభకు రాష్ట్రయూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. చలపతిరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎన్. పోతరాజు కూడా హాజరైనారు. శ్రీ కె. యల్. నరసింహంసభలో ఉపన్యసిస్తూ రాష్ట్ర యూనియన్ చేస్తున్న కృషిని వివరించారు.

ఎలెక్ట్రిసిటి పనివారల జీతాలు కరువు భత్యం రేటు పెరగవలసి వున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఎలెక్ట్రికల్ పనివారలలో రిట్రెంచిమెంటు విధానాన్ని రద్దుచేసి వీరందరిని తిరిగి పనిలోనికి తీసికోవాలని, అందుకవసరమైతే, కేంద్ర ప్రభుత్వం పద్దనైన సహాయం తీసికోవాలని, ఈ కోర్కెలు సాధింపబడడానికి ఐక్యతతో పోరాడాలని ఆయన తమ ప్రసంగంలో కార్మికులందరకు ఉద్బోధించారు.

స్థానికంగా యూనియన్ కార్యకలాపములను కొనసాగించుటకు, ఒక కమిటీని ఏర్పాటుచేయాలని ఈ సభలో తీర్మానించారు శ్రీ కె వి. చలపతిరావును రాష్ట్ర కమిటీ సభ్యుడుగా కోఆప్టు చేసికొనుటకు తీర్మానించారు. శ్రీ నాగేశ్వరరావు వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

పెనుగొండలో రిక్రియేషన్ క్లబ్ ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 — పెనుగొండ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్‌కు సహకార కేంద్ర బ్యాంకి అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

1962-63 సంవత్సరం బ్యాంకి బడ్జెట్‌ను కార్య నిర్వాహకవర్గం మార్చుటేరులో సమావేశమై ఆమోదించింది.

ఆ సమావేశంలో శ్రీ నూలి లక్ష్మీనారాయణ తాత్కాలిక డైరెక్టరుగా ఎన్నుకోబడ్డారు.

విజయవాడ ప్రభుత్వం కళాశాల విద్యార్థులు గాంధీజయంతినాడు జాతీయ పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నప్పటి చిత్రం

బాపూజీకి ప్రేమాంజలి

రాష్ట్రంలో మరికొన్నిచోట్ల గాంధి జయంతి

నిడదవోలు, అక్టోబర్ 9— నవ్యాంధ్ర కళాకేంద్రం, బాలానందసంఘం, సీతాఫలమండి గ్రంథాలయం (సీతాఫలమండి-సికింద్రాబాద్) తమ తమ కార్యాలయాల ఆవరణలలో "గాంధీజయంతి"ని జరిపినవి.

సాయంత్రం నవ్యాంధ్ర కళా కేంద్రం ఏర్పాటుచేసిన "గాంధిజయంతి" సభకు ప్రఖ్యాత సాహితీవేత్త, శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు శ్రీ ఎం. వి. యన్. చలపతిరావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి మాట్లాడుతూ మహాత్ముడు స్వాతంత్ర్య సమరనేత అని, అహింసామూర్తి అని జోహార్లర్పించారు.

తర్వాత శ్రీమతి సీతాకుమారి పిల్లలకు పిప్పర్ మెంట్లు పంచారు. ప్రధాన కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

గాంధీ జయంతి సందర్భంలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ - ఆంధ్ర హైదరాబాదు కార్యాలయ భవనంలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసు కార్యాలయాధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు జెండా నెగురవేశారు. సభ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ ధన్యవాదాలు తెలిపారు.

వెంకటాయపాలెంలో

వెంకటాయపాలెం గ్రామంలో గాంధీజీ జన్మదినోత్సవం జరిగినది. శ్రీ ఎల్లినరాయుడు (సమితి ప్రెసిడెంటు) జెండా ప్రతిష్ఠాపన చేశారు శ్రీ యన్. వి. రావిరాజు అధ్యక్షతను సభ జరిగింది.

శ్రీతానికి వెంకటరత్నం (హెడ్మాష్టరు) సభను ప్రారంభించారు. శ్రీ యన్. వెంకట్రామయ్యపంతులు గాంధీజీని గురించి ఉపన్యసించారు.

ఈ క్రింది చోట్ల కూడా గాంధి జయంత్యుత్సవం ఘనంగా జరుపబడింది.

పల్లకడియం, కొత్తవలస, ఘనపురం, కందర్లపాడు, సాంపర్లకోట, అనపర్తి, వంటపాలెం, బందరు, విశాఖపట్నం, రాగరాయి, చిత్రగుంట, లింగంపర్తి, మధిర, రాజోలు, సిరిపిల్ల, హిందూపురం.

పోలవరం, కర్నూలు, సింగరేణి కాలరీస్ పెగడపల్లి, జగ్గయ్యపేట, తొర్రూరు, కామేపల్లి, చింతలపూడి, పామర్రు, బార్లపూడి.

పాలకొల్లులో

ఇక్కడ గాంధి జయంతి మైత్రి బృందం వారిచే జరుపబడినది. జాతీయ పతాకాన్ని డాక్టరు ఎ. పి. గోపాలం ఎగురవేశారు.

తదుపరి ఊరేగింపు జరిగినది. శ్రీ శ్రీనివాస రచించిన "గాంధీ సూక్తులు" అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శాసన సభ్యులు శ్రీ ఆద్దేపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

నాటకపోటీలకు శ్రీ కె.వి.యస్ యస్. కళుపు ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

నాటక పోటీలకు శ్రీ టి సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు.

కపిలేశ్వరపురంలో

గాంధీ జయంతి ఉత్సవాలను పారిశుద్ధ్య దినంగా కపిలేశ్వరపురం పంచాయతీ సమితి లోని అన్ని గ్రామాలలోను జరిపారు.

ప్రదాత్ పేటలో అక్టోబర్ రెండవ తేదీ ఉదయం కార్యక్రమము ప్రారంభమయినది. బ్లాక్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సత్యనారాయణపురం, హరిజనపేట ప్రాంతాలలో వందమంది కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువజన క్లబ్ సభ్యులు పంచాయితీ సభ్యులు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి పరిశుభ్రత విషయమై వివరించారు.

తర్వాత పడకదంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీ బలును సర్వారాయుడు ఆధ్వర్యాన పోటీలు నిర్వహించారు

పంచాయితీ కార్యాలయంవద్ద బహిరంగ సమావేశం జరిగినది శ్రీ కమ్మ బుచ్చయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ పి పాపారావు, సివిల్ అసిస్టెంటు సర్జన్ శ్రీ వి. లక్ష్మణరావు, శ్రీ బలును సర్వారాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

తదుపరి గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద ప్రార్థనలు జరిపారు

చిలకలూరిపేటలో

గాంధీ జయంతి సందర్భంలో ఇక్కడ పాదయాత్ర కార్యక్రమానికి గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ క్రాబ్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు.

పాదయాత్రకు శ్రీ వరవస్తు దాస్ నాయకత్వం వహిస్తున్నారు. అధికారులు, అనధికారులుకూడా ఇందులో పాల్గొంటున్నారు.

పూలపల్లిలో

పూలపల్లి పంచాయితీ అధ్యక్షులు శ్రీ సి. వి. రాజు ఆధ్వర్యాన గాంధీ జయంతి ఉత్సవం జరిగినది.

ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో శ్రీయుతులు యన్. బుచ్చిరామయ్య, నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు.

నెల్లూరులో

నెల్లూరు సర్వోదయ హాల్‌లో గాంధీ జయంతి ఉత్సవం కుంటి, గ్రుడ్డి, చిక్కగాళ్ళకు మిఠాయిలు, పాలపొడి, గోధుమపిండి పంచడంతో ప్రారంభ మయినది.

కుష్ఠుప్రేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆవుల ఆంజనేయులుగుప్తా, సాంఘిక సేవాసంఘం కార్యదర్శి శ్రీమతి ఆవుల వెంకట లక్ష్మిదేవి ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

నరసాపట్నంలో

సమితి అధికారులు, పంచాయతీ అధ్యక్షులు, పెక్కుమంది అనధికారులు గాంధీ జయంతి సందర్భంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక తాలూకా ఆఫీసు ఆవరణలో జరిగిన సమావేశానికి సబ్ కలెక్టర్ శ్రీ కె. పీటయ్య అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ పి. వెంకటరావు, డివిజనల్ పంచాయితీఅధికారి శ్రీ అజీజుద్దీన్ ప్రభృతులు ప్రసంగించారు.

ఆ రోజు సాయంత్రం వై. బి అగ్రహారం గ్రామంలో సమితి చైర్మన్ శ్రీ ఎ. సూర్యరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. విద్యా విస్తరణాధికారి, యితర కార్యకర్తలు ప్రసంగించారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో పెక్కుమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజమండ్రిలో

గాంధీ జయంతిని పురస్కరించుకొని రెండవ తేదీన గౌతమీ గ్రంథాలయంవారు దాదాపరికల ఆవరణలోనికి ప్రారంభోత్సవం జరిపించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ జాకూర్‌లాల్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంక్షేమ సలహా మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి ప్రారంభోత్సవం జరిపారు.

భావి భారత పౌరులైన బాలల విజ్ఞాన వినోదకార్యక్రమాలకు సంక్షేమ శాఖ సహాయపడగలదని ఆమె అన్నారు.

శ్రీయుతులు సి. వి. బి. కర్మ, అంకి రాజు శంకరరావు, మండపాటి ఎల్లేశ్వరం గాడు మాట్లాడిన తర్వాత శ్రీ కె. బి. తిలక్ వందన సమర్పణ చేశారు.

గాంధీజయంతి సందర్భంలో రాజమండ్రి

[మిగతా 1 వ కాలంలో]

హుజూరాబాద్ చేనేత సహకార సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూరాబాద్, అక్టోబర్ 9— హుజూరాబాద్ చేనేత సహకార సంఘం 13 వ వార్షిక సమావేశం గత నెల 30 వ తేదీన స్థానిక నళినీ సుదర్శన సినిమా టాకీసులో శ్రీ ఎం. కుల్లేశం అధ్యక్షతన జరిగింది.

ఉదయం 9-30 గంటలకు శాసనసభ్యులు శ్రీ జి. రాములు సంఘం కార్యాలయం ముందు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీ యండమూరి వెంకటప్పయ్య మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. చేనేత రంగానికి సంబంధించిన వివిధ అంశాలను గురించి శ్రీయుతులు యండమూరి వెంకటప్పయ్య, జి శ్రీరాములు, దార్ల శేఖరయ్య ప్రభృతులు ప్రసంగించారు.

తర్వాత సంఘం కార్యదర్శి శ్రీ కె. రాజలింగం నివేదికను సమర్పించారు. నివేదికలో సూచించిన గత సంవత్సరపు బ్యాలన్స్ షీటును, 1962-63 బడ్జెట్‌ను సభవారు ఆమోదించారు.

నూతన సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు అధ్యక్షుడు శ్రీ ఎం. కుల్లేశ్వరం. ఉపాధ్యక్షుడు శ్రీ మ్యాకం వెంకటనర్సయ్య. కార్యదర్శి శ్రీ ఎం. మల్లయ్య, కోశాధిపతి శ్రీ యం. కృష్ణయ్య, సభ్యులు : శ్రీయుతులు పి. సంమయ్య, కె. రాజలింగం టి. రాజయ్య కె. ఎల్లయ్య, అల్లె పైకుంఠం, చీకటి రాజమల్లు వి. బాలకృష్ణ.

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

కాకినాడ మెడికల్ కాలేజి విద్యార్థి సంఘం

కాకినాడ, అక్టోబర్ 9— రంగరాయ మెడికల్ కాలేజి విద్యార్థి యూనియన్‌కు గత నెల 29 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ జి. జె. నారాయణరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ సి సింగయ్య నివేదికను సమర్పించారు. ప్రెసిడెంటు శ్రీ సి సత్యనారాయణరావు నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ, యూనియన్ కార్యకలాపాలలో విద్యార్థులు సమైక్యంగా కృషి చేయవలసిన అవసరాన్ని వివరించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణ "వైద్యవిద్య"ను గురించి మాట్లాడారు డాక్టర్ వల్లభరావు అభినందనలు తెలిపారు.

"భావ సమైక్యసాధనకు కళలు ముఖ్యసాధనాలు"

ఏలూరు శ్రీ త్యాగరాజ గానసభ వార్షికోత్సవ సభలో మంత్రి శ్రీ నరసింహారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, అక్టోబర్ 9—

కర్నాటక సంగీతాన్ని ప్రజాబాహుళ్యంలో విరివిగా ప్రచారంచేసి, దాని పట్ల ఆసక్తిని, అభిరుచిని కలుగజేయడానికి గానసభలు కృషి చేయాలని మొన్న ఏలూరులో జరిగిన శ్రీ త్యాగరాజ గానసభ 15 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అభిభాషించారు.

వార్షికోత్సవ సభకు విజయవాడ ఇన్‌కంటాక్సు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభానికి ముందు శ్రీ త్యాగరాజ గానసభ కార్యదర్శి శ్రీ కంభంమెట్టు వెంకట సుబ్బారావు సభ ఇంతవరకు నిర్వహించిన కార్యకలాపాలను సమీక్షించారు

తరువాత మంత్రి శ్రీ నరసింహారావు ఉత్సవాలను ప్రారంభిస్తూ గతంలో సంగీతం హేయమైన కులానికి చెందిన విద్యగా అనేక మంది భావిస్తూవుండేవారని, ఆ పరిస్థితి మారి ఇప్పుడిప్పుడే సంగీతంపట్ల ప్రజలలో అభిరుచి ఏర్పడడం గమనించదగ్గ విషయమని అన్నారు.

అయితే, మహారాష్ట్రలోను, తమిళనాడులోను, సంగీతంపట్ల ప్రజల ఆదరణ విపరీతంగా వుండగా ఆంధ్రలో అంతగా ఆదరణ లేకపోవడం విచారించదగ్గ విషయమని కూడా ఆయన అన్నారు.

కర్నాటక సంగీతాన్ని ప్రజలలో విరివిగా ప్రచారంచేసి, దానిపట్ల అభిరుచి, ఆసక్తి కలుగ చేయడానికి గాన సభలు పాటుపడాలని ఆయన ఉద్బోధించారు.

కళలు ప్రజలలో విరివిగా ప్రచారం కానంతవరకు వాటికి అస్తిత్వం వుండదని, అన్నివిశ్వవిద్యాలయాలలోనుకళలనుపాఠ్యాంశంగా ప్రవేశపెట్టి ప్రోత్సహించాలని శ్రీ నరసింహారావు వివరించారు.

జాతీయ సమైక్యానికి, భావ సమైక్యానికి కళలు సాధనాలని, కనుకనే, ఈ త్యాగరాజ గానసభ ఆ కార్యక్రమాన్ని చేపట్టి మరింత వృద్ధిలోకి రాగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ఈ వార్షికోత్సవాల సందర్భంలో ప్రముఖ వైయొలినిస్టు శ్రీ నంగూరి సింహాద్రి అప్పలాచార్యులు, భారత నాట్యాచార్య శ్రీ సి. ఆర్. ఆచార్యులగారలకు సన్మానాలు చేసి, దుశ్శాలువాలు సమర్పించారు.

శ్రీ త్యాగరాజ గానసభవారు శ్రీ శ్రీపాద సంగీతంపై వెలువరించిన గ్రంథం ప్రథమ ప్రచురణను మంత్రి ఆవిష్కరించారు.

తరువాత సంగీతపు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయబడ్డాయి.

సభానంతరం సంగీత కళాభూషణి శ్రీమతి ఎస్. లలిత (మద్రాసు) గాత్ర సంగీత సభ జరిగింది. శ్రీమతి వి రంగనాయకి వయొలిన్ శ్రీ ఎ. కృష్ణమూర్తి మృదంగ వాయించారు.

సభకుముందు మంత్రి శ్రీ నరసింహారావు స్థానిక బార్ అసోసియేషన్‌వారి తేనీటి విందుకు హాజరయ్యారు.

మంత్రిచే సబ్‌జైలు సందర్శన

మంత్రి శ్రీ పి వి. నరసింహారావు ఏలూరు సబ్‌జైలును సందర్శించారు.

ఆ తరువాత జిల్లా పౌరసంబంధాలశాఖ కార్యాలయం సందర్శించి, అక్కడ కార్యక్రమాన్ని తిలకించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ గోపాలకృష్ణ మంత్రికి స్వాగతం చెప్పారు.

ప్రత్యేకంగా స్థానిక పత్రికావిలేకరులను సమావేశపరచి, పత్రికా విలేకరుల ఇబ్బందులను విని తగు సూచనలు ఇచ్చారు.

వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్రావు మంత్రికి పత్రికా విలేకరుల తరపున, పత్రికా విలేకరుల విధి నిర్వహణలో కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. మంత్రి సావధానంగా విని, జిల్లా కలెక్టర్‌కు తదితర అధికారులకు తగు సూచన లిచ్చారు. తరువాత మంత్రి తణుకు ప్రయాణమై వెళ్ళారు.

ఆకాశవాణి

గురువారం, అక్టోబర్ 11

(శక 1884 ఆశ్వయుజ 19)

విజయవాడ

347.1 మీ. (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: బొమ్మరాజు సీతారామదాసు కృతులు-ఎమ్. వి. రమణమూర్తి; పి సూర్యారావు. 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శకలం, 7-30 ఎమ్. పి. హరిహర అయ్యర్. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 అల్లూరి వెంకయ్య: నాదస్వరం మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే). 1-00 అల్లూరు వెంకయ్య: నాదస్వరం, 1-30 గానసుధ, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే). 8-30 ఆకాశవాణి వార్తావాహిని, 8-40 లలిత సంగీతం. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ కావ్య కార్యక్రమం: కుల్వత్ - ఇ - మీర్ (తెలుగు). 10-00 సంగీత రూపకాలనుంచి పాటలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - బి

వివిధ భారతి

(200 మీ॥ 1,500 కి॥ సై॥)

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 11-00 నుంచి 12-08 గం.
సా॥ 2-00 నుంచి 3-00 గం.

పండగలకు, ఆదివారాలలో

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 10-15 నుంచి 12-00 గం.
సా॥ 2-00 నుంచి 3-30 గం.

హైదరాబాద్ - ఎ

405 - 4 మీ. (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6 35 భక్తి రంజని (విజయవాడ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శకలం (విజయవాడ నుంచి రిలే). 7-30 సంగీత పరిచయ కార్యక్రమం, 7-45 భక్తి సంగీత్, 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 విజయవాడ పలె. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం: పీటిలోనుంచి వెలుగులో కీర్తనం, 1-30 లలిత సంగీత: పి. రామకృష్ణకార్య. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6 00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు 7-40తెలుగులో వార్తలు. 7-30 భారతీయ సంస్కృతి - ఉత్తరాదివారి సేవ: యాత్రా స్థలాలు - ప్రసంగం: వి. రామమూర్తి 'రేణు'. 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే), 8-30 ఆకాశవాణి వార్తావాహిని, 8-45 ఆర్. జి. హోనావర్: భయాల్. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 జాతీయ కావ్య కార్యక్రమం, 10-00 ఆర్. జి. హోనావర్: భయాల్. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60 - 12 మీ. (4,990 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె, 1-00 ఎమ్ ఎస్ మహాదేవన్, 1-30 హైదరాబాద్ ఎ పలె. సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ పలె. 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 రవీంద్ర సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ పలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416 - 7 మీ. (720 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-45 మంగళగానం. 7-00 వాద్యగోష్ఠి. 7-30 కమలా రేషాద్రి: వయొలిన్, 8-00 మధుర గీతం. మ॥ 1-00 మహిళా మండలి, 1-30 గానమంజరి. 1-50 గీతమంజరి. సా॥ 5-30 ఎస్. డి. కుప్పస్వామి: నాదస్వరం, 6-10 గీతమంజరి, 8-30 ఆకాశవాణి వార్తావాహిని (ఆంగ్ల-ఢిల్లీ నుంచి రిలే). 8-40 వాద్య సంగీతం. 8-45 సంగీతమాల: కె బి. సుందరాంబాళ్, 9-00 ముల్లిపళ్ళం జి. ఎస్. మణి, 9-30 జాతీయ కావ్య కార్యక్రమం, 10-00 సంగీత మృతం, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 - 3 మీ. (1,420 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ పలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి 7-30 మద్రాస్ ఎ పలె. 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-00 కదంబం. 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీత మంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధుర గీతం. సా॥ 6-00 ఆంగ్లమున వార్తలు 6-15 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6 30 భూమా కృష్ణస్వామి, 7 00 తెలుగులో వార్తలు, 7-15 జి వైదేహి, 7 45 రాగం, తానం, పల్లవి: టి కె. రాధాకృష్ణన్, వేణువు. 8 30 లోకులు కోసం పాటలు. 9-10 ఆంగ్లమున వార్తలు, 9-15 ఆంగ్ల ప్రసంగం, 9-25 వాద్య సంగీతం. 9-30 జాతీయ కావ్య కార

విజయవాడలో మంచినీటి కొరత

త్రాగునీటి సరఫరాలను తీర్చడానికి ఒక పథకం అమలుకు డాక్టర్ కె. ఎల్. రావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 9—

విజయవాడలో మంచినీటి సరఫరాకోసం రూపొందిస్తున్న సమగ్ర పథకం అమలు జరగడానికి మూడు నాలుగు సంవత్సరాలు పడుతుందని, అందువల్ల ఈ లోగా నీటి కొరతను నివారించడానికి "అత్యవసర పథకాన్ని" రచించి అమలు జరపాలని పార్లమెంటు సభ్యుడు, ప్రముఖ ఇంజినీర్ అయిన డాక్టర్ కె.ఎల్. రావు నిన్న ఇక్కడ సూచించారు.

స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో డాక్టర్ రావ్ "విజయవాడ నిత్యావసరాలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ, ఈ అత్యవసర పథకం అమలుకు 11 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, అయితే గొట్టాలు మొదలైనవాటికి ఎనిమిది లక్షల రూపాయలవుతుందని, పైపులు విజయవాడలోనే వున్నందువల్ల వాటిని సప్లయి చేయవలసిందిగా ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళాలని, ఇకపోతే మూడులక్షల రూపాయలనుమునిసిపాలిటి సమకూర్చ వలసివుంటుందని అన్నారు.

వది పదిహేను రోజులలో అంతా సిద్ధం చేస్తే ఈ పథకం మూడు నాలుగు నెలలలో పూర్తి అవుతుందని దాని వల్ల వచ్చే వేసంగిలో పట్టణం లోని నీటి కొరత కొంతవరకైనా నివారణవుతుందని ఆయన చెప్పారు.

టౌన్ ప్లానింగ్‌ను గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయమై మునిసిపాలిటీవారు తయారు చేసిన ఒక పుస్తకంలో ముఖ్యంగా మూడు విషయాలను మరచారని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశలో వున్న 20 లక్షల ఎకరాలకు విజయవాడ కేంద్రంగా వున్నదన్న విషయాన్ని గుల్జారీలాల్ కమిషన్ కూడా అంగీకరించినదని, దీనివల్ల విజయవాడ జనాభా వచ్చే పదేండ్లలో రెట్టింపు అయ్యే అవకాశం వున్నదని ఆయన చెప్పారు.

కీలేరు, కొత్తగూడెం, శ్రీశైలం కేంద్రాలు నుంచి నాలుగయిదు సంవత్సరాలలో విద్యుచ్ఛక్తి లభ్యంకానున్నందువల్ల ఇక్కడ పరిశ్రమల అభివృద్ధికి విశేషావకాశం వున్నదని, దీని ఫలితంగాకూడా జనాభా పెరిగే సూచన వున్నదని ఆయన అన్నారు.

ఈ జనాభా పెరుగుదల దృష్ట్యా మునిసిపాలిటీవారు ప్లానింగ్‌ను వేయాలని ఆయన సూచించారు.

కనకదుర్గకొండను "తొలచి రోడ్డును నిర్మించడంవల్ల, అల్లిదిల్లిగానున్న రైలు మార్గాలను సరిచేయడంవల్ల పట్టణం అభివృద్ధి చెందే అవకాశం వుందని ఆయన అన్నారు.

మచ్చిలీపట్నం వద్ద బుడమేరుకు, కృష్ణలంకవద్ద కృష్ణానదికి కరకట్టలను నిర్మించితే పట్టణానికి పరద ప్రమాదం వుండదని ఆయన అన్నారు.

ప్రస్తుతం కృష్ణానదిపై నిర్మిస్తున్న రెండవ రైలు వంతెనపై స్ట్రక్చర్‌ను ఒక రైలుకోసం వేసిన పునాదులను రెండు రైలుకోసం ఏర్పిస్తే భవిష్యత్తులో ఉపయోగపడగలదని ఆయన చెప్పారు.

మునిసిపల్ కౌన్సిల్ ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించి ప్రభుత్వానికి పంపాలని ఆయన సూచించారు.

ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న నీటి సరఫరాను గురించి ప్రస్తావిస్తూ, హెడ్ వర్క్స్ నుంచి రోజుకు 20 లక్షల గ్యాలన్లు, కృష్ణలంక గావులనుంచి ఆరులక్షల గ్యాలన్లు, రిసర్వాయర్లు పద్దనున్న అయిదు బావుల నుంచి 15 లక్షల గ్యాలన్లు నేడు సరఫరా అవుతున్నదని ఆయన అన్నారు.

విజయవాడలో వున్న మూడు లక్షల మందికి, మనిషికి రోజుకు కనీసం 35 గ్యాలన్ల చొప్పున మంచినీటిని కేటాయించినా 90 లక్షల గ్యాలన్ల నీరు కావలసి వస్తుందని అయితే నేడు సరఫరా అవుతున్నది, 35 లక్షల గ్యాలన్లు మాత్రమేనని ఆయన వివరించారు.

పది సంవత్సరాల తర్వాత ఇక్కడి నీటి సరఫరా పరిస్థితి ఎలావుంటుందన్న విషయాన్ని గురించి ఇప్పటినుంచే పరిశీలించడం మంచిదని ఆయన అన్నారు.

డ్రయినేజిని గురించి మాట్లాడుతూ, పట్టణంలోని మురికి నీటిని బయోఫిల్టర్ పద్ధతి ద్వారా శుభ్రంచేసి పొలాలకు వినియోగించవచ్చునని ఆయన సూచించారు.

ఈ సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. పట్టణ అభివృద్ధి సమితికి, కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు, పలువురు పురప్రముఖులు ఈ సమావేశానికి హాజరైనారు.

విజయవాడలో మంచినీటి సరఫరాకోసం మునిసిపాలిటీవారు ఏ పథకాన్ని అమలు జరిపినా ప్రభుత్వంవారు పూర్తిసహకారాన్ని ఇస్తారని శ్రీ పొన్నం వీరరాఘవయ్య చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ టి. వి. ఎస్. కలపతి రావుకూడా నీటి సరఫరాకోసం గతంలో జరిగిన కృషినివివరించి వందన సమర్పణ చేశారు.

మొన్న విజయవాడలో అఖిలభారత ఓవర్‌సీస్ బ్యాంకి ఉద్యోగుల వార్షిక మహాసభకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎన్. రాజు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

హైదరాబాద్‌లో దొంగ నల్లమందు జప్తు

పోలీసులచే ఒక వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, అక్టోబరు 9 — అంతర్రాష్ట్రీయ దొంగల ముఠాకు చెందిన షేక్ అహ్మద్ నల్లమందును ఒక దుకాణదారునికి విక్రయించుతుండగా కాచిగూడ పోలీసులు ఈ నెల 5 వ తేదీ రాత్రి అరెస్టు చేశారు.

వెయ్యి రూపాయల విలువగల 945 తులాల నల్లమందును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మహారాష్ట్రంలోని నాందేడ్ నుంచి దొంగతనంగా గంజాయి, నల్లమందును తీసుకువచ్చి అధిక ధరలకు హైదరాబాద్‌లో విక్రయించుతున్నారు.

రైల్వే వినియోగదార్ల సలహా సంఘం సమావేశం

అనకాపల్లి, అక్టోబరు 9—విజయవాడ డివిజన్ రైల్వే వినియోగదార్ల సలహాసంఘం 20 వ సమావేశం, రైల్వే టైమ్ టేబుల్ సమావేశం వచ్చే డిసెంబరు 17 వ తేదీన గూడూరులో జరుగునని ఆ సమావేశంలో నిర్ణయించవలసిన విషయాలేమన్నా వున్నచో ఈ నెల 13 వ తేదీలోగా గంధి రామకృష్ణారావు, దక్షిణ రైల్వే ప్రాంతీయ వినియోగదార్ల సలహా సంఘం కార్యదర్శి, అనకాపల్లికి పంపవలసిందిగా శ్రీ రామకృష్ణారావు ప్రకటన చేస్తున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 9— రాష్ట్ర స్థానిక సంస్థల ఉద్యోగులకు అక్కౌంటెంట్ టెస్టులు ఈ నెల 30 31 తేదీలలో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, చిత్తూరు, కర్నూలు కేంద్రాలలో నిర్వహించబడతాయి.

ఈ టెస్టులకు సంబంధించిన నివేదికలను త్వరలో రాష్ట్రప్రభుత్వం గెజెట్‌లో ప్రకటిస్తారు.

బలవర్ధకాహార రంగులో పరిశోధనలు

ఇనుమడింపజేయాలని హైదరాబాద్‌లో గోష్ఠిలో గవర్నర్ శ్రీనగేష్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 9—

ప్రజారోగ్యం, బలవర్ధకాహార రంగాలలో పరిశోధన కార్యక్రమాలను ఇనుమడింపజేయడం అవసరమని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్ ఎమ్ శ్రీనగేష్ నేడిక్కడ సూచించారు.

ఇక్కడి బలవర్ధ కాహార పరిశోధన కేంద్రంలో, బలవర్ధ కాహార పథకాలపై ఏర్పాటు చేయబడిన అంతరాష్ట్రీయ గోష్ఠికి శ్రీ నగేష్ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇంకా ఇలా చెప్పారు.

ఈ అంతర్జాతీయ గోష్ఠిలో పాల్గొనడానికి వచ్చిన మీకు స్వాగతమివ్వడానికి నేనెంతో సంతసిస్తున్నాను మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడుగా, ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ విజ్ఞాన సంస్థ కూడా ఈ గోష్ఠి ఏర్పాటు చేయడంలో తోడ్పడినందు వల్ల, ఇది తప్పక విజయవంతం కాగలదని ఆశిస్తున్నాను.

"హైదరాబాద్‌లోని బలవర్ధ కాహార పరిశోధన కేంద్రం, బలవర్ధకాహార శాస్త్రీయ వృద్ధికి గణనీయమైన కృషి చేసింది.

"దూర ప్రాచ్య దేశాలలో ఒక భాగంగా వున్న ఇండియాలో ఈ శతాబ్దాంతానికి తన జనాభా పెంపొందించుకొనాలని దీనివల్ల 300 శాతాన్ని పెంపొందించుకొనాలని ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ సూచించింది.

"మన దేశం విశాలమైన ఉపఖండం 43 కోట్లకు పైగా జనాభా కలిగివున్నది. దేశంలో వివిధ రకాల ఆహారాన్ని తీసుకునే వారున్నారు. అందుచేత బలవర్ధకాహారం విషయమై పరిశోధనలు జరపడంలో విశేషమైన కృషి జరపడం అవసరం దేశంలో పరిశ్రమలు త్వరితంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి మొత్తం జనాభాలో 80 వంతులు గ్రామాలలోనే నివసిస్తూ, వారి భావాలు, అలవాట్లు, సంప్రదాయాలలో శీఘ్రమైన మార్పులు రాకపోవడంచేత ఈ సమస్య మరింత క్లిష్టరూపం దాల్చింది.

"అందుచేత, ప్రజారోగ్య, సంక్షేమాలను కాంక్షించే శాస్త్రజ్ఞులు, తన పరిశోధన కార్యక్రమంలో మన పల్లెటూరి జీవిత విధానం, అలవాట్లు, సాంస్కృతిక సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొనవలసిందిగా కోరుతున్నాను.

"ఇండియా వంటి బడుగు దేశాలలో ఈ బలవర్ధ కాహార సమస్యపై ప్రత్యేకమైన శ్రద్ధవహించవలసి వున్నది. ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి కావడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తూనే, బలవర్ధకాహార పథకాలను పల్లెప్రదేశాలకు విస్తరించడానికి, వివిధ ప్రపంచ సంస్థల సహకారాన్ని పొందుకున్నది.

"దేశ విస్తీర్ణము, పెరుగుతున్న జనాభా పూనేకరణతో ఒత్తిడి - ఈ సమస్యలు ఆరోగ్యము, బలవర్ధ కాహార రంగాలలో పరిశోధనలను ఇనుమడింప జేయవలసిన అవసరం గలదని తెలుపుకున్నాయి. దేశంలో అధిక సంఖ్యాకులు తగిన ఆహారాన్ని తీసుకొనలేకపోతున్నారు అయితే, పరిస్థితి ఈ విధంగా వుండడానికి, పేదరికము, అవిద్య కొంతవరకు కారణం కావచ్చును బలవర్ధంకాని ఆహార పదార్థాల వల్ల సంభవించే వ్యాధుల విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసి వున్నది.

ఈ సమావేశానికి, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్, కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఇతర మంత్రులు, డాక్టర్ సి. డి. దేశముఖ్ దంపతులు, తదితర ప్రముఖులు హాజరైనారు.

వరంగల్లులో బృహత్ప్రణాళిక పథకాలు

రు. 50 వేల ఋణానికై రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబరు 9— వరంగల్లు, మహబూబ్‌నగర్, నిజామాబాద్ మునిసిపాలిటీలు ఒక్కొక్కటి తమ తమ మునిసిపల్ ఏరియాలలో బృహత్ప్రణాళికలోని అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి 50 వేల రూపాయల చొప్పున ఋణం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినవి.

వరంగల్లు మునిసిపాలిటీ, పట్టణంలోని ఎల్లమ్మబజార్‌లో కూరగాయల మార్కెట్టును నిర్మించడానికి మరొక 15 వేల రూపాయల ఋణానికై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది రాష్ట్రనిధి నుంచి 10 వేల అప్పుకోరుతూ నంద్యాల మునిసిపాలిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మెదక్ మునిసిపాలిటీ గ్రేయిన్ మార్కెట్టు నిర్మాణానికి లక్షరూపాయలు, పెద్దపల్లి మునిసిపాలిటీ మాంసం మార్కెట్టు నిర్మాణానికి ఎనిమిదివేలు ఋణానికై ప్రభుత్వాన్ని కోరినవి.

హైదరాబాద్‌లోని నిర్మల్ పరిశ్రమ

అమెరికా ట్రావెల్ ఏజెంట్ల సందర్శన

హైదరాబాద్ అక్టోబరు. 9 — ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న అమెరికన్ ట్రావెల్ ఏజెంట్లు ఈ నెల 4 వ తేదీ యిక్కడ వున్న నిర్మల్ పరిశ్రమను సందర్శించారు.

వారు అక్కడి పనితనాన్ని మెచ్చుకున్నారు అమెరికాలో నిర్మల్ కళకు మంచి ఆదరణ వున్నదని కూడా వారు ఈ సందర్భంలో వెల్లడించారు.

వాతావరణం

మద్రాసు, అక్టోబర్ 9 — 11 వ తేదీ ఉదయం వరకు వాతావరణ సూచన : కోస్తా ఆంధ్ర ప్రదేశ్ అంతట నున్న ప్రదేశాలలో నేటి ఉదయం ఒక మోస్తరు వర్షంకాని, ఉరుములతో గూడిన జల్లులుకాని పడవచ్చు. తెలంగాణా పాల్గొన్న తదుపరి కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో మన పల్లెటూరి జీవిత విధానం, అలవాట్లు, సాంస్కృతిక సంప్ర రాయలసీమ ప్రాంతాలలో వాతావరణం మొత్తంమీద పొడిగా వుంటుంది.

డాక్టర్ సుశీలా నయ్యర్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 9— కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఆంధ్ర ప్రదేశ్ అంతట నున్న ప్రదేశాలలో నేటి ఉదయం హైదరాబాద్ వచ్చారు.

ఆమె పోషకాహార మహాసభలో పాల్గొన్న తదుపరి కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు శిక్షణాశిబిరానికి ప్రారంభోత్సవం చేస్తారు.

"ఉర్దూ, తెలుగులను సన్నిహితం చేయాలి"

ఒక భాషలోని ఉత్తమ గ్రంథాలను మరొక దానిలోకి అనువదించాలని గవర్నర్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 9—

గత మూడు దశాబ్దాలుగా ఉర్దూభాష గణనీయమైన అభివృద్ధిని సాధించినదని, నేడది అంతర్జాతీయ భాషగా రూపొందినదని, అందుచేత ఉర్దూ, పుస్తకాలను తెలుగులోకి, తెలుగు గ్రంథాలను ఉరుదులోకి ఉత్తమ గ్రంథాలను పరస్పరం అనువదించాలని, రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. ఎమ్. శ్రీనగేష్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు ప్రచురించిన మూడు ఉర్దూ గ్రంథాలను గవర్నర్ శ్రీ నగేష్ నిన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ఆవిష్కరించారు. సమావేశానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో శ్రీ నగేష్ ప్రసంగిస్తూ, ప్రాచీన కాలంలో భారతదేశంలో సాహిత్యం అత్యున్నత స్థాయికి చేరుకొన్నదని, సాహితీవేత్తలు, కవులు, అనాటి రాజులచే పోషింపబడినారని, చెబుతూ ఆ రాజపోషణ బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో అంతరించి పోయిందని, అందుచేత, ఆ నష్టాన్ని భర్తీ చేసుకొని సాహిత్యాన్ని పునరుజ్జీవింప జేయడానికి ఇదే తగిన తరుణమని హెచ్చరించారు.

ప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు సాహిత్యాభివృద్ధికై చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఉర్దూ భాషకు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగులో పాటుగా సమాన హోదాను కలుగజేయడం అదృష్టమని అన్నారు.

శ్రీ పి వి. జి రాజు ప్రసంగం

అనంతరం విద్యామంత్రి శ్రీ పి వి.జి. రాజు ప్రసంగిస్తూ, ప్రస్తుతం దేశంలో నెలకొన్న భాషా వివాద సమస్య కొంతవరకు సడలింపబడవలెనంటే ప్రతివారిని వారివారి అభిరుచులననుసరించి భాషాభ్యాసం చేయడానికి అనుమతించడమే మార్గమన్నారు. ఈ విధానం జాతీయ సమైక్యాన్ని పెంపొందించడానికి తోర్పడగలదని చెప్పారు

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వానగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉర్దూభాషాభివృద్ధికై తగు ప్రోత్సాహ మివ్వాలని సంకల్పించినదని చెప్పారు. ఒకప్పుడు, దక్కన్ చరిత్రలో వివిధ భాషలు వివిధ సాంస్కృతిక సంస్థలు ముఖ్య పాత్ర వహించినవని తెలియజేశారు.

అంతకుముందు అకాడెమీ కార్యదర్శి శ్రీ వేములపల్లి రామానుజరావు, సంస్థ కార్యకలాపాలను క్లుప్తంగా వివరించారు. అంజమాన్ - తర్రక్కీ - ఇ-ఉర్దూ సంఘం కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్ గవర్నర్, విద్యామంత్రి ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

మూడు ఉర్దూ గ్రంథాలలో రెండు ఉర్దూ కవుల జీవిత చరిత్రలకు సంబంధించినవి. మూడవది దక్కన్ చరిత్రకు సంబంధించినది.

పోషకాహారపథకాలు

డాక్టర్ సి. ఎగ్గర్ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 9—ఆస్ట్రేలియా దేశాలకు సంబంధించిన బలవర్ధకాహార గోష్ఠికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. ఎమ్. శ్రీ నగేష్ నేడిక్కడ లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ గోష్ఠిని ప్రపంచ ఆహార, వ్యవసాయాభివృద్ధిసంస్థ, ప్రపంచ ఆరోగ్యసంస్థ, సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నాయి

ఆసియా ఖండంలోని 12 దేశాలకు చెందిన పోషకాహార నిపుణులు ఈ గోష్ఠిలో పాల్గొంటున్నారు

లాంఛనప్రాయంగా నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో హైదరాబాద్‌లోని పోషకాహార పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సి. గోపాలన్ గోష్ఠికి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

సమావేశంలో సమితి సెక్రటేరియట్ తరఫున డాక్టర్ సి. ఎగ్గర్ మాట్లాడుతూ, ఆసియా దేశాలలో పోషకాహార పథకాలను పెంపొందించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు. బలవర్ధకాహారోత్పత్తుల ఇనుమడింపచేయడానికి, పథకాలను రూపొందించడంలో వివిధ దేశాల మధ్య సమన్వయముండడం అవసరమని అయి నన్నారు. ఈ ప్రాంతంలో పోషకాహారానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగు పరిశోధన, విద్య అవశ్యకమని అన్నారు.

అఖిల భారతీయ సర్వోదయ సమాజ్ పదునాలుగవ వార్షిక మహాసభ సూరత్ జిల్లాలోని బెర్చా గ్రామంలో నవంబర్ 23 వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరుగుతుందని ఇందోర్ వార్త.

మార్కెట్ రిపోర్టు

అగ్రికల్చరల్ మార్కెట్

విజయవాడ అక్టోబర్ 9 —

విజయవాడలో :	
బంగారం పట్టా (10 గ్రాములు)	120-25
" సూపర్	120-00
పవరన్	96-25
వెండి 1 కిలోగ్రాము	214-00
" 10 గ్రాము	2 20
గుంటూరులో : బంగారం రెడీ	121-25
పార్వర్డ్	119.25
పవరన్	96-50
వెండి 1 కి 11 గ్రా	222.50
వెండి 10 గ్రా	2-30
కలకత్తాలో : వెండి రెడీ	219-51
వెండి పార్వర్డ్	219-51
పవరన్	96-00
బొంబాయిలో : బంగారం రెడీ	118 25
పార్వర్డ్	118-25
పవరన్	95-00
వెండి రెడీ	218-75
పార్వర్డ్	219-25

బొంబాయి మార్కెట్

ఆముదం	63.50
ఎనుపగ	225-75
తవిసెగింజలు	40-75
కుసుంగింజలు	100-50

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	180-00
పాతవి	225-00
రాజమండ్రిలో కొత్తవి	150-00
పాతవి	210-00
కాకినాడలో : కొత్తవి వెయ్యి	150-00
పండువి "	210-00
అలప్పుజాలో "	210 00
కొత్తవి "	170-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

సంకరా (1000 కి)	2 3 00
సంకరా విత్తనకాయ "	215 00
[illegible] "	265-00

గోతాముల ధరలు

జాములు 100 కి: డిసెంబర్	181 00
ఫిబ్రవరి అక్టోబర్	111 00
వారసంచులు 100 కి:	110-00

కృష్ణానది నీటిమట్టం

నేటి కృష్ణానది నీటిమట్టం 9.5 అడుగులు.

గుంటూరు, అక్టోబరు 9 — గుంటూరు ప్రాంతీయ రైల్వే సలహా సంఘం సభ్యుడు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త ఇలా తెలియజేస్తున్నారు.

"గుంటూరు - మార్కర్; తాడేపల్లి - దొనకొండ, గుంటూరు - తెనాలి చెక్కను లలోని రైల్వే స్టేషనులలో కావలసిన సౌకర్యాలను, రైల్వే ఎయిర్ టికుల అవసరాలను, అసౌకర్యాలను గురించిన సూచనలు ఈనెల 18 వ తేదీలోగా నాకు త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త (రైలుపేట - గుంటూరు-1) తెలియజేయవలసినదిగా కోరుతున్నాను."



ఎయిర్‌కూల్ కండిషన్‌తో విజయవాడ లక్ష్మీటాకీసులో ప్రదర్శింపబడుచున్నది.

Firestone

ఫైర్‌స్టోన్

ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్లు

అధిక బలము గలవి

మీకు అధిక సేవను

మరియు కిలోమీటర్‌కు అత్యల్ప ఖర్చును కలిగించును

ప్రతీ రోడ్డుకు మరియు బరువుకు తగిన ఫైర్‌స్టోన్ ట్రక్ టైర్ గలదు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2.
Editor : Narla Venkateswara Rao.